neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

03 బుధవారం

15 - ఏప్రిల్ - 2026

## అగ్ని ప్రమాదాలపై పూర్తి అవగాహన అవసరం.

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఫైర్ స్టేషన్లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి వి ఎల్ సరస్వతి అధ్యక్షత వహించారు. ప్రమాద జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటికి సంబంధించిన పరికరాలను జడ్జి కి ఫైర్ ఆఫీసర్ వేణు వివరించారు. 1944వ సంవత్సరం ఏప్రిల్ 14వ తారీఖున బొంబాయి సంభవించిన పోర్ట్ స్పీకింగ్ నౌక ప్రమాదంలో మృతి చెందిన 333 మందిలో 66 మంది ఫైర్ సిబ్బంది మృతికి కారణంగా ఈ కార్యక్రమాన్ని జాతీయ ఫైల్ దినోత్సవం గా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు జరుపుకుంటున్నారు. ఆంధ్ర షుగర్స్ భద్రతాధికారి కే వి వి సత్యనారాయణమూర్తి పాల్గొని మాట్లాడుతూ అగ్నిమాపక యంత్రాలు ఏర్పాటు చేసుకోవడమే కాకుండా ప్రతి మూడు నెలలకు ఓసారి వాటి మెయింటెనెన్స్ చూసుకోవాలని ప్రతి కార్మికుడు ప్రతి ఒక్కరు ఫైర్ నిరోధక యంత్రాలను ఉపయోగించి విధంగా ట్రైనింగ్ తీసుకోవాలని సూచించారు. జాతీయ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం ప్రమాదాల జరిగినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండటం దాని ధైర్యంగా ఎదుర్కోవడం ఎలా అనే విషయాలపై అవగాహన మరియు సినిమా హాలు, మాల్స్, అపార్ట్మెంట్లు, ఫ్యాక్టరీలలో సిబ్బందికి మరియు ప్రజలకు అగ్నిమాపక పరికరాలను ఉపయోగించే విధానం తెలియజేయడం.

## అంబేద్కర్ జయంతి సందడి దండేపల్లిలో గ్రామమంతా ఒక్కటై వేడుకలు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు అపూర్వ ఘనతతో నిర్వహించబడ్డాయి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు దండేపల్లి గ్రామ ఐక్యత సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి గ్రామ సర్పంచ్ గొలిపెల్లి సంపత్ ఉపసర్పంచ్ శనిగరపు సందీప్ సారథ్యంలో ఈ కార్యక్రమం విశేషంగా నిర్వహించబడింది వారి సమన్వయం నాయకత్వం కారణంగా గ్రామం మొత్తం ఉత్సాహంతో కళకళలాడింది గ్రామ ప్రజలందరూ ఒకే వేదికపైకి చేరి అంబేద్కర్ ఆలోచనలకు సంఘీభావం వ్యక్తం చేయడం విశేషం వార్డ్ సభ్యులు ఎలబోయిన రమేష్ కటుకూరి బాబు జన్ను సాయిప్రసన్న తదితరులు చురుకుగా పాల్గొన్నారు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యుడు పప్పుల గంగాధర్ న్యాయవాది గడ్డం సంజీవ్ కుమార్ మహిళా సంఘాల సీఏలు మహిళలు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ఆయాలు గ్రామ కార్యదర్శి కారోబార్ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు మరియు అంబేద్కర్ వాదులు భారీగా హాజరై కార్యక్రమానికి మరింత శోభ తీసుకువచ్చారు అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు దండేపల్లి గ్రామం సామాజిక సమానత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ అంబేద్కర్ చూపిన మార్గంలో ముందుకు సాగుతుందనే విషయాన్ని ఈ వేడుకలు మరోసారి చాటిచెప్పాయి గ్రామంలో ఉన్న ఐక్యత చైతన్యం అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు ఈ కార్యక్రమంలో స్పష్టంగా ప్రతిఫలించింది సర్పంచ్ గొలిపెల్లి సంపత్ ఉపసర్పంచ్ శనిగరపు సందీప్ నాయకత్వంలో దండేపల్లి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని గ్రామ ప్రజలు గర్వంగా పేర్కొన్నారు





## వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు


**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : సమ సమాజ స్థాపనకు జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గం ఇన్చార్జి తలారి వెంకట్రావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కొవ్వూరు పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కవల నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తల్లారి వెంకటరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం కులవ్యక్షతలకు గురై ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, భావితరాలు భవిష్యత్తును అందిస్తూ భారత రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులను కల్పించారన్నారు ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కోడూరు శివరామకృష్ణ, కొవ్వూరు పట్టణ వైసీపీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, కొవ్వూరు మండల వైసీపీ అధ్యక్షులు వేంపాటి సురేష్, రుత్తల విజయ భాస్కర్, తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కంటమణి రమేష్, ఎస్సీ సెల్ నాయకులు, మెరుపు వీర్రాజు, అంకోలు లిల్లీ వెంకట పద్మలేల, ఒంబోలు పోసిబాబు, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, చాగల్లు మండల వైసీపీ అధ్యక్షులు మట్టా వెంకటరావు, మాజీ కోఆప్షన్ సభ్యులు అహ్మద్ అలీ, బొంత శ్యామరావు ప్రకాష్ మాస ఆనంద్, ఉప్పులూరు సూరిబాబు, తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# మంత్రాలయం లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు...





**ముఖ్య అతిథులుగా మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి, వై.ప్రదీప్ రెడ్డి, మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి, యువ నాయకులు రాజారెడ్డి హాజరయ్యారు.**

**మంత్రాలయం, ఏప్రిల్ 14 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాల పురస్కరించుకొని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. రామచంద్ర నగర్ లోని చర్చి ఏరియా నుండి డిజె సౌండ్ ఏర్పాటు చేయడంతో పిల్లలు పెద్దలు అందరూ కలిసి నృత్యాలు చేసి ఆనందంతో కేకలు వేస్తూ బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు భారీగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అన్ని రాజకీయ పార్టీ నాయకులు మరియు ప్రజాసంఘాల నాయకులు భారీగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం సభ స్థలానికి చేరుకొని ముఖ్య అతిథులను సన్మానించారు. అనంతరం ముఖ్య అతిథులు మరియు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేదలపాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి, అసమానతలనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క, కుల, మత, వర్గ, వైషమ్యాలు లేని జాతికోసం అహర్నిశలు శ్రమించిన దయామయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్.ప్రతి దళితుడి పుస్తకంలో ఆయనో అక్షరం భారత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలనా ఆదక్షుడు, అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాలను రెపరెపలాడించిన ధన్యజీవి అంబేద్కర్

ప్రపంచ రాజ్యాంగ చరిత్రలన్నింటినీ అవలోకించి భారతదేశానికి అత్యుత్తమంగా రాజ్యాంగ చరిత్రను రచించిన ప్రపంచం గర్వించదగిన మేధావి అంబేద్కర్ తాత్వికుడు, మహావిద్యావేత్త, అన్నింటినీ మించి గొప్ప దేశభక్తుడు అణగారిన వర్గాల హక్కుల సాధనకోసం అలుపెరుగక పోరాడిన యోధుడు చట్ట సభల్లో దళితుల స్వరాన్ని వినిపించిన పార్లమెంటేరియన్ నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు, జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావ్' అని చెప్పిన వ్యక్తి, వ్యక్తి కాదు అతీత శక్తి ఒక ఉద్యమం, సామాజిక సమానత్వం కోసం ఉద్యమం సాగించిన రథసారధి క్యాస్ట్ లెస్, క్లాస్లెస్ సొసైటీ సాధనే ధ్యేయంగా పోరాడిన మహణియుడనీ

అంటరానితనం అనే మహమ్మారిని భారత సమాజం నుండి పారద్రోలడానికి కృషి చేసిన వ్యక్తి మహనీయులలో ప్రముఖులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు సమాజంలోని అసమానతలు తొలగించి దేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొవ్వుర్ ఆర్టీసీ డిపో మేనేజర్ అభిరామ్ నాయక్ అన్నారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు గ్యారేజ్ కార్యదర్శి సిహెచ్ శివ అధ్యక్షతన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిపో మేనేజర్ అభిరాం నాయక్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ సూపర్వైజర్ సునయన ట్రాఫిక్ సూపర్వైజర్ రమణ, గ్యారేజ్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు



## ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ కళా వేదిక ప్రారంభం


**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు రాజమహేంద్రవరం గీత గీత ముళ్ళపూడి ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ ఎండీ ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామంలో అరుణోదయ యూత్ క్రీడా ప్రాంగణంలో 5 లక్షల సొంత నిధులతో నిర్మించిన కళావేదికను కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల కల్పనలో డా. ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్, డా. గీతా దంపతులు ముందుంటున్నారని అన్నారు. వైద్య సేవలతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి గ్రామాభివృద్ధికి పాటుబడటం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ తల్లిదండ్రులు అప్పారావు, వరలక్ష్మి దంపతులను ఘనంగా ఎమ్మెల్యే చేతులమీదుగా సత్కరించారు. ముందుగా కళవేదిక ప్రాంగణంలో ఉన్న డా. బిఆర్ అంబేద్కర్, బాబు రాజేంద్రప్రసాద్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నాదెండ్ల శ్రీరామ్ చౌదరి, కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, నాయకులు గారపాటి వెంకటకృష్ణ, వెంపాటి యుగంధర్, ముళ్ళపూడి కాశీ విశ్వనాద్, ఎఫ్రాయిము గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ బిషప్ గెడ్డం విలియమ్స్ బిషప్ మనస్సే బాబు అరుణోదయ యూత్ సబ్యులు పాల్గొన్నారు



## ఐ పంగిడిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కొవ్వు నీలగిరి వార్తా ప్రతినిధి**



కొవ్వూరు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో చౌటుపల్లి శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళి అర్పించారు. జనసేన నాయకుడు చ ా ట ు ప ్ లి ్ల శివమాట్లాడుతూభారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు.సమానత్వం, ఐక్యత, స్వేచ్ఛ, సోదరభావం, విలువలతో కూడిన సమాజం నిర్మించడమే లక్ష్యం గా అనుగుణంగా సమ సమాజాన్ని నిర్మించే విధశీగా మనం కూడా కృషి చేయాలని అని అన్నారు. ఈ సందర్భంగా కొవ్వూరు మండలం ఐ. పంగిడి,దేచర్ల గ్రామపంచాయతీ స్లిపర్ నామాల వెంకటరావ్ ఇటీవల హార్ట్ స్టోక్ వచ్చి అకాల మరణం చెందారు వారి కుటుంబానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు అండగా నిలిచారు జనసేన నాయకుడు చౌటుపల్లి శివ 10 వేలు రూపాయలు జనసేన పార్టీ సీనియర్ బీసీ నాయకులు డిఎన్ఎల్ ప్రసాద్ ప్రసాద్ 5 వేలు రూపాలకలిపి 15 వేలు రూపాయలు ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమం

, డిఎన్ఎల్ ప్రసాద్ , సొసైటీ డైరెక్టర్ మడిచర్ల భద్రం, మావూడూరి రాజు, గరగా భార్గవ్, ఉంగరల సతీష్, తోట మల్లేష్ కాసింశెట్టి శ్రీను, పేపకాయలవీరన్న సిహెచ్ రాంబాబు తదితరులుపాల్గొన్నారు

## తాడిపూడి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి కులాలు మధ్య అంతరాలు తొలగి, అంతా సమానమే అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు, రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో టీడీపీ నాయకులు, స్థానిక సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు అద్వర్యం లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ కోరుకున్నట్లు యువత అంతా చదువు పై దృష్టి పెట్టి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు

.



## సుద్దాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ. జయంతి ఉత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ. జయంతి సందర్భంగా సుద్దాలలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దమ్ము రవి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అదేవిధంగా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం ఎంతో శుభ సూచకం ముఖ్య అతిథులుగా కోనరావుపేట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మరియు సుద్దాల సర్పంచ్ కొంటెల్లి నాగరాజు ఉప సర్పంచ్ సాయి పాలకవర్గం మరియు మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు. మాజీ ఉప సర్పంచ్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ సుద్దాల అధ్యక్షులు నీరటి సంజీవ్ పాత్రికేయ మిత్రులు.అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు మహిళా సంఘాలు పాల్గొనడం జరిగినది మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లన్న మాట్లాడుతూ.భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కాదు, ప్రతి భారతీయుడి హక్కుల కోసం నిరంతరం పోరాడి సమానత్వం, న్యాయం, స్వాభిమానానికి అర్థం చెప్పిన మహానేత. అణగారినవారికి స్వరం ఇచ్చి, ప్రతి మనిషికి గౌరవం, హక్కులకు విలువ తీసుకువచ్చిన ఆయన ఆలోచనలు నేటికీ మన సమాజాన్ని నడిపించే ఒక శక్తి.అంబేద్కర్ ఒక పేరు కాదు, ప్రతి భారతీయుడి గర్వం అని తెలిపారు ఇచ్చట ప్రముఖులు ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## అనంతపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ. జయంతి ఉత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ. జయంతి సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఇచట అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం వార్డు సభ్యులు స్వర్గం కిరణ్ కవ్వంపెల్లి కళ్యాణ్ జోగినిపెల్లి ప్రవీణ్ ఐతం లహరి శ్రీనివాస్ ఐతం అంజయ్య మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత సిఏ కల్పన ఆశ వర్కర్ యశోద అంగన్వాడి టీచర్ లత ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## డీజే హోరులో ఘనంగా అంబేద్కర్ జయంతి ర్యాలీ

**నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 14:**

మండలంలోని దామెరలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసిఆయనచిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు రాత్రి భారీ ర్యాలీ నిర్వహించారు డీజే చప్పులు ఆటపాటల మధ్య యువత ఉత్సాహంగా జెండాలతో ర్యాలీ చేపట్టారు అంబేద్కర్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని వక్తలు పిలుపుని చ్చారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామెర యాదగిరి చంటి చరణ్, పూదరిఅంజి సూరి, బుషిపాక నరసింహ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు."అరైవ్ అలైవ్" (రాతీతీఱఙవ ాాశ్రీఱఙవ) రహదారి భద్రత కార్యక్రమాన్ని ఒక కార్యక్రమంగా కాకుండా ఒక ఉద్యమంగా స్వీకరించాలని తెలంగాణ డీజీపీ . శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కళాభారతిలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఐజి చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, అడిషనల్ ఎస్పీ నరసింహ రెడ్డి, బాన్సువాడ డి.ఎస్.పి విఠల్, గ్రంధాలయ చైర్మన్ చంద్ర కాంత్, ఆర్డీఓ గిరి, మున్సిపల్ చైర్పర్సన్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో డిజిపి శివధర్ రెడ్డి ముఖ్యమైన అంశాల పై అవగాహన కల్పించారు.రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. బైక్‌పై ప్రయాణించే సమయంలో ఇద్దరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అంతేకాకుండా 4--5 సంవత్సరాల చిన్నారులకు కూడా హెల్మెట్ పెట్టడం చాలా ముఖ్యం అని సూచించారు.వాహనం నడిపేటప్పుడు డ్రైవర్ మాత్రమే కాకుండా పక్కన కూర్చున్న వారు కూడా సీట్ బెల్ట్ ధరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఇది ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.డిఫెన్స్ డ్రైవింగ్ గురించి అవగాహన కల్పిస్తూ, ముందుచూపుతో, జాగ్రత్తగా వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు."అరైవ్ అలైవ్" అనే సందేశాన్ని ఉద్దేశిస్తూ, ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు.రోడ్డు ప్రమాదాలు తీవ్రమైన సమస్యగా మారుతున్న ఈ నేపథ్యంలో, అందరి సహకారంతో అవగాహన పెంచి అనేక ప్రాణాలను కాపాడగలమని డిజిపి తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తే ఇంటి నుండి బయటకు వెళ్లిన వారు సేఫ్ గా ఇల్లు చేరుకుంటారని, ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు."ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం -- సమాజంలో ప్రమాదాలను అరికడదాం" అనే సందేశంతో ముందుకెళ్ళాల్సిన అవసరం ఉందని తెలిపారు.అంతకు ముందు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాలు, జీవితాలు ఛిద్రమవుతున్న తీరును నాటిక రూపంలో,
రాంగ్ రూట్ డ్రైవింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘన వంటి కారణాల వల్ల జరుగుతున్న ప్రమాదాల పై ప్రత్యేక నాటక రూపం లో ప్రదర్శించిన తీరు చూారులను ఆకట్టుకున్నాయి.

జిల్లాలో చోటుచేసుకున్న యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందించిన స్క్రిప్ట్‌లు, నాటక ప్రదర్శనలు కార్యక్రమానికి హైలైట్‌గా నిలిచాయి.



జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామని చెప్పారు.
సెల్ ఫోన్ అనేది అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఉపయోగించాల్సినదని, వాహనం నడిపేటప్పుడు దాన్ని ఉపయోగించడం ప్రమాదాలకు దారితీస్తుందని సూచించారు.
ఈ కార్యక్రమాల్లో భాగంగా సుమారు 300 మందికి హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ట్రక్కులు, లారీలు నడిపే డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, 161 మందికి ఉచితంగా కళ్లజోడ్లు అందజేయడం జరిగిందని, జిల్లాలో ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ చర్యల ఫలితంగా 2025 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టినట్లు వెల్లడించారు.
జిల్లా కలెక్టర్ అందిస్తున్న నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.
జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా వంకాయల రవి 50 మందిని రక్షించిన సందర్భంగా డీజీపీ చేతుల మీదుగా సన్మానించారు.
ఈ కార్యక్రమం లో పోలీస్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరడుగోమ్ము లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**నేరడుగోమ్ము దేవరకొండ నీలగిరి వార్త**

యస్.పి ఆదేశాల మేరకు నిర్వహించబడుతున్న "ఎర్రివే అలీవ్ -- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా, ఈ రోజు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం యొక్క రెండవ రోజు సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొని, రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సుమారు 50 మంది గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కొత్తపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రజలకు వివరంగా తెలియజేయబడింది.
అనంతరం, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అందరూ కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పకుండా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, బాధ్యతాయుతమైన రహదారి వినియోగంపై చైతన్యం కలిగించడంలో ఇది కీలక పాత్ర పోషించింది...




## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన కళ్లెం నవజీవన్ రెడ్డి!

**హయత్ నగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 14):**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హయత్ నగర్ లోని జాతీయ రహదారి లో , అనుమగల్ హయత్ నగర్‌లో, తొర్రూర్ రోడ్ పెద్దమ్మ గుడి వద్ద అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి వెలుగుదారని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అసమానతలు లేని సమాజ కోసం చేసిన పోరాటం మరువలేదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో ముందుకు సాగాలని సూచించారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్, సీనియర్ నాయకులు సంఘీ అశోక్,జంజ్యా నాయక్, సురేష్ రెడ్డి, బాలు నాయక్,శక్తి సింగ్,డివిజన్, మోర్చా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, బీజేవైఎం సీనియర్ నాయకులు ఎర్ర ప్రేమ్, బీజేవైఎం అధ్యక్షులు అఖిలేష్,బీజేవైఎం నాయకులు అభిలాష్, ప్రణవ్, మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లేపల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేవరకొండ మండలంలోని జిల్లేపల్లి గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు సర్పంచ్ గొట్టె లక్ష్మీ ప్రసన్న యాదయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోతురాజు ధనరాజ్ సెక్రెటరీ కవిత వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## కలకోవ గ్రామపంచాయతీలోఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతివేడుకలు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఆదర్శం.. సర్పంచ్ మండవ వెంకటాద్రి

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 11**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని.అద్భుతమైన భారతరాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి,కులవ్యతిరేక సంఘసంస్కర్తని,కులనిర్మూలన కోసం సమసమాజ స్థాపనకోసం విశేషంగా కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త అని.ఆయన కుటుంబాన్ని పిల్లలను ప్రాణంగా పెట్టి భారత రాజ్యాంగాన్ని అణగారిన వర్గాలకోసం ముఖ్యంగా ఓటు హక్కు కల్పించడంలో కీలకపాత్ర పోషించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని దేశం గర్వించదగ్గమహోన్నతమైన. వ్యక్తిత్వంగలమహనీయుడని .కొనియాడారు, ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రంగౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు, స్వేరో కోదాడ నియోజకవర్గకార్యదర్శి గద్దల మోహన్ కుమార్,వార్డ్ సభ్యులు అమరగాని వీరబాబు, నాగేంద్రబాబు,గ్రామపెద్దలు కుడుముల వీరయ్య, పడిసిరి నరసింహారావు,గుండు నాగేశ్వరరావు,అంగన్వాడీ టీచర్ బుర్రి శైలజ,ఆశావర్కర్లు మరియమ్మ,నాగమణి,కే పద్మ,గ్రామపంచాయతీసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌలిదొడ్డిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి ప్రాంతంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గచ్చిబౌలి మాజీ వార్డు సభ్యుడు రాగం జంగయ్య యాదవ్, నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలతో నివాళులు అర్పించారు. ఆయన దేశంకు దేశ ప్రజలకి అందించిన శిష్ట సేవలను స్మరించుకున్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ నినాదాలతో సభలో చైతన్యాన్ని నింపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాగం జంగయ్య యాదవ్ , రాగం హరి శంకర్ యాదవ్ డా. అంబేద్కర్ జీవితం, ఆయన చేసిన పోరాటం, భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర గురించి వివరించారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపల్లి పరమేష్, భీమ్‌రాజ్, గద్దర్ రాజ్, రవి కుమార్, అరుణ్, సాయిరామ్, సైనాథ్, నర్సింహా,శాంబ, పి. రమేష్, ఈ. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అక్షర యోధునికి. బుజ్జి వారసుల నీరాజనం!

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్‌నగర్,**

ఆడంబరాలు లేవు.. అధికారిక హంగూ ఆర్భాటాలు అసలే లేవు.. ఉన్నదల్లా ఆ 'విశ్వమానవుడి' పై అచంచలమైన గౌరవం, గుండె నిండా భక్తి. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేళ షాద్‌నగర్ పట్టణంలో చోటుచేసుకున్న ఒక దృశ్యం ఇప్పుడు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది.?చిన్నారుల చేతుల్లో.. చిగురించిన ఆశయం?పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న తొమ్మిదో తరగతి విద్యార్థులు, తామే అసలైన వారసులమని చాటిచెప్పారు.?నిజమైన నివాళి: విగ్రహం వద్ద పేరుకుపోయిన ధూళిని తమ చిన్ని చేతులతో నీళ్లు పోసి శుభ్రం చేశారు.?పొదుపుతో పూలదండ: తమ వద్ద ఉన్న జేబు ఖర్చుల (గ్రాశీఎనివ్ వీశీఅవఎ) నుంచి రూపాయి రూపాయి పోగు చేశారు. ఆ డబ్బుతో కొన్న పూలదండను బాబాసాహెబ్‌కు సమర్పించి, ఆ మహనీయుని పట్ల తమకున్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు. అక్షరమే ఆయుధమని నమ్మిన అంబేద్కర్‌కు, చదువుకుంటున్న ఈ విద్యార్థులు ఇచ్చిన నివాళి కంటే గొప్ప పుట్టినరోజు కానుక ఏముంటుంది? షాద్‌నగర్ సాక్షిగా సామాజిక చైతన్యానికి ఈ చిన్నారులు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.





# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘన నివాళి..

## అనంతల రమేష్ కాంగ్రెస్ నాయకులు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతల రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఒక మేధావి , రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నేరెడ్మెట్ అంబేద్కర్ భవన్లో ఎన్ న్యూస్ మరియు ఎస్ సి ఆర్ పి సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## జిఎం రమేష్, ఏ ఎస్ లక్ష్మణరావు, గంగాధరి కృష్ణకు 'దళిత సేవ' పురస్కారం..

## జంగిలి శివకుమార్, కట్ట గణేష్, బడే సువర్ణ లక్ష్మి, పై రాజు, యాదగిరి, వేణు,అంబేద్కర్ సేవ పురస్కారం..

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను నేరేడుమెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.
గత మూడు దశాబ్దాలుగా దళిత వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న వారికి ఈ సందర్భంగా 'దళిత సేవ' అవార్డులను అందజేశారు. ముఖ్యంగా గంగాధరి కృష్ణ చేసిన సేవలను కొనియాడుతూ ఎమ్మెల్యే ఆయనను ప్రత్యేకంగా సత్కరించి పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. "అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి సమాజానికి దిక్సూచి. ఆయన అందించిన హక్కులను, రిజర్వేషన్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. దళితుల సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా పోరాడాలి" అని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించాల్సిన ఫలాలను అందించడంలో తాను ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక



కార్యకర్త మండల రాధాకృష్ణ యాదవ్, డాక్టర్ అజయ్ మారుతీరావు, పగిడిపల్లి శ్రీనివాస్, ఇ. గణేష్, జంగిలి శివకుమార్, కటికెల నరేష్, గంగాధరి రాజు, బడే మనోజ్, ఏవీ లక్ష్మీపతి, కటికల రవీందర్,ఎర్రసైలేందర్, ఎలిమెల ప్రశాంత్, గడ్డం అభినంద్, జక్కుల బలరాం ,సామల జయశంకర్,కటికల సుశీల్
పాటు పలువురు నాయకులు, అంబేద్కర్ అనుయాయులు పాల్గొన్నారు.

# ఓంకార్ నగర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఓంకార్ నగర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగిందిఅంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక గొప్ప సామాజిక విప్లవకారుడు, ఆర్థికవేత్త మరియు న్యాయకోవిదుడుదేశంలో ప్రతి సామాన్యుడికి ఓటు హక్కు, సమాన గౌరవం దక్కాయంటే అది కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లేఆయన జన్మించిన జన్మస్థలం–మౌ, శిక్షా భూమి–లండన్ వరకు 5 పంచాతీర్థాలు అభివృద్ధి చేసి,అత్యున్నత పురస్కారం భారతరత్న ఇచ్చి,సామాజిక సమానత్వం చూపుతూ, అంత్యోదయ సిద్ధాంతం తో వెనకబడిన వర్గాల అభ్యున్నతి కృషి చేస్తుంది,ఆయనకు నిజమైన గౌరవాన్ని కల్పించింది, ఆయన ఆశయాలను కొనసాగిస్తుంది బీజేపీ మాత్రమే బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ తెలుపుతూఈరోజు అణగారిన వర్గాల ఆశాజ్యోతి, నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్ కాలనీలోనిఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళు లర్పించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకోవడం చాలా మంచి విషయమని, అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక గొప్ప సామాజిక విప్లవకారుడు, ఆర్థికవేత్త మరియు న్యాయవాది అని, వివక్షను ఎదుర్కొంటూ, అవమానాలను భరిస్తూ కూడా ఆయన చదువును ఆయుధంగా చేసుకున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు,దేశంలో ప్రతి సామాన్యుడికి ఓటు హక్కు, సమాన గౌరవం దక్కాయంటే అది కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లేనని,అంబేద్కర్ భారత కార్మిక చట్టాల పితామహుడుని, కార్మికుల పనిగంటలు రోజుకు 12 - 14 గంటలుగా ఉన్న పని సమయాన్ని 8 గంటలకు తగ్గించారు. కనీస వేతనం చట్టం, ఉద్యోగుల భవిష్యత్తు నిధి, ప్రమాద పరిహార, కార్మిక సంక్షేమ నిధి పథకాలను ప్రవేశపెట్టారన్నారు, కార్మిక సంఘాల గుర్తింపు, సమ్మె చేసుకునే హక్కు ను చట్ట బద్ధం చేశారని, మహిళ సాధికారత, సమానత్వం కోసం రాజ్యాంగ పరంగా చట్టపరంగా విశేష కృషి చేశారన్నారు, హిందుకోడ్ బిల్ ద్వార మహిళలకు ఆస్తి హక్కు, విడాకుల హక్కు కల్పించారు. ప్రసూతి సెలవలు కల్పించారన్నారు, ?చాలా దశాబ్దాల పాటు అంబేద్కర్ గారి పేరును కొన్ని పార్టీలు కేవలం ఓట్ల కోసం వాడుకున్నాయని, అంబేద్కర్ ని వొడగొట్టి,.ఆయనను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, కానీ ఆయనకు నిజమైన గౌరవం కల్పించింది,ఆయన ఆశయాలను నిజం చేస్తుంది మాత్రం మన ప్రధాని నరేంద్ర మోదీ , భారతీయ జనతా



పార్టీ ప్రభుత్వం మాత్రమేనని, ఆయన జన్మించిన జన్మస్థలం–మౌ, శిక్షా భూమి–లండన్, దీక్షా భూమి–నాగ్‌పూర్, మహా పరినిర్వాణ స్థలం–ఢిల్లీ, చైత్య భూమి–ముంబై) పంచతీర్థాలు గా తీర్చిదిద్దింది, అభివృద్ధి చేసింది బీజేపీ ప్రభుత్వమేనని,అంబేద్కర్ మరణించిన ఎన్నో ఏళ్ల తర్వాత, బిజెపి మద్దతు ఉన్న ప్రభుత్వ హయాం లోనే ఆయనకు భారతరత్న దక్కిందని గుర్తుచేసుకోవాలన్నారు, ?సబ్ కా సాత్ – సబ్ కా వికాస్ తో దళితులు, వెనుకబడిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సామాజిక న్యాయం – అంత్యోదయ సంకల్పం ?బీజేపీ సిద్ధాంతమని, అంబేద్కర్ కలలుగన్న సామాజిక సమానత్వం కోసం బీజేపీ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని,?ముద్ర మరియు స్టాండప్ ఇండియా లతో ఎస్సీ, ఎస్టీ సోదరులు కేవలం ఉద్యోగాల కోసం వెతకడం కాకుండా, ఉద్యోగాలను ఇచ్చే స్థాయికి ఎదగాలని కోట్లాది రూపాయల రుణాలు అందిస్తున్నారని, ఉజ్వల, ఆవాస్ యోజన లతో పేద దళిత వాడల్లో గ్యాస్ కనెక్షన్లు, పక్కా ఇళ్లు నిర్మించి మహిళల గౌరవాన్ని పెంచారన్నారు, అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు వల్లే ఈరోజు ఒక సామాన్య టీ అమ్మే వ్యక్తి ప్రధాని కాగలిగారు, ఒక గిరిజన మహిళ రాష్ట్రపతి కాగలిగారన్నారు, అంబేద్కర్ మనకు నేర్పిన సూత్రం ఒక్కటే శిక్షించు, సంఘటించు, పోరాడు, అంటే జ్ఞానాన్ని సంపాదించు, ఐకమత్యంగా ఉండు, అన్యాయంపై పోరాడు అని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, కుల మత రహిత సమాజాన్ని నిర్మించి, భారతదేశాన్ని విశ్వగురువు గా నిలబెట్టడానికి మనమందరం కంకణం కట్టుకుందామని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమాలలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు నల్లూరి పట్టాభిరామ్,మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ,బేడ బుడగ జంగం నాయకులు పెద్ద మనుషులు ఓంకార్ నగర్ కాలనీ సొసైటీ నాయకులసమక్షంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.

# ఈదులపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ: పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

నందిగామ: అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కొనియాడారు. నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ:?అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదని, సమానత్వం కోసం పోరాడిన విశ్వమానవుడు అని పేర్కొన్నారు.?రాజ్యాంగం ద్వారా అణగారిన వర్గాలకు ఆయన కల్పించిన హక్కులు దేశ ప్రగతికి బాటలు వేశాయన్నారు. మహిళల హక్కుల కోసం, కుల నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి అద్వితీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా కుషాయిగూడ డిపోలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

కుషాయిగూడ డిపోలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వి. వేణుగోపాల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్: నవభారత రాజ్యాంగ నిర్మాతఆయన కేవలం ఒక వర్గానికి మాత్రమే నాయకుడు కాదు, ఈ దేశ తలరాతను మార్చిన గొప్ప దార్శనికుడు. ఏప్రిల్ 14, 1891న జన్మించిన ఆయన జీవితం.. విద్య మరియు పట్టుదల యొక్క గొప్పతనానికి ఒక నిదర్శనం. నేడు మనం ఆయనను జ్ఞానానికి చిహ్నంభారత రాజ్యాంగ పితామహుడుగా
గౌరవించుకుంటున్నాం. కష్టాల నుంచి శిఖరాగ్రం వరకుచిన్నప్పుడు కులం పేరుతో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. కొలంబియా యూనివర్సిటీ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ సంస్థలలో చదువుకున్నారు. నేటికీ అక్కడ ఆయన విగ్రహాలు ఆయన తెలివితేటలకు నిదర్శనంగా నిలిచాయి. సమానత్వానికి పునాదిరాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా, మన రాజ్యాంగాన్ని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం అనే పునాదులపై నిర్మించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి రవికిరణ్, నర్సింగ్ రావు, కౌసల్య, రోజా, షర్మిల, మంజు వాణి, వనిత, ప్రెసిడెంట్ చక్రం మోహన్, ఎస్సీ ఎస్టీ సెక్రటరీ పండరి, రామకృష్ణ, సుగుణాకర్,దయానంద్, రాజు, బీసీ గౌరవ అధ్యక్షుడు గడ్డం యాదగిరి, బిసి సంఘ అధ్యక్షుడు ఉపేందర్, వి సురేందర్, దుర్గేష్ మెకానిక్లు డ్రైవర్లు కండక్టర్లు అధికంగా పాల్గొనడం జరిగింది.







# ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

సంఘసంస్కర్తపు మహా మేధావి కోట్లాది బ్రతుకుల్లో భరోసా గా నిలిచి రాజ్యాంగ ఫలాలను పంచిన గొప్ప మహనీయుడు భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా అన్నారు. రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ 135 వ, జయంతిని పురస్కరించుకొని మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బండి నరేష్ ఆధ్వర్యంలో దేవరకొండ రోడ్డు నుండి భారీ సంఖ్యలో ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం మహత్తరమైనటువంటి విలువలను రాజ్యాంగాల్లో పొందుపరిచారని తెలిపారు. ఈ సందర్భంగా బండి నరేష్ మాట్లాడుతూ సామాజిక న్యాయం న్యాయం సమానత్వం కోసం పనిచేసిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ దేశాలకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ భి అర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవిత బీమా సంస్థ దేవరకొండ బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్ అంబేద్కర్ పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో బీమా మరియు సామాజిక భద్రత పథకాలకు సంబంధించి అంబేద్కర్ ఆలోచనలు రాజ్యాంగ ద్వారా అందించారని ఆయన పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1990లో భారత ప్రభుత్వము అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న"తో సత్కరించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు

దేశంలోని అన్ని భారతీయ జీవిత బీమా సంస్థలో అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి సంవత్సరము ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిగా మరియు "సమానత్వ దినోత్సవం" గా దేశప్రజలు జరుపుకుంటారని ఆయన గుర్తు చేశారు. జీవిత బీమా సంస్థ ఏజెంట్స్ యూనియన్ లియాఫీ దేవరకొండ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లయ్య మరియు సత్యనారాయణ కూడా అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా కమిటీ కి అధ్యక్షులుగా వ్యవహరించి భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్ర పోషించారని వారు గుర్తు చేశారు. అంబేద్కర్ ప్రముఖ న్యాయవాదిగా ఆర్థికవేత్తగా గొప్ప సామాజిక సంస్కర్తగా భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని వారు వివరించారు. అదేవిధంగా స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పనిచేశారని వారు తెలిపారు. 1891 ఏప్రిల్ 14వ తేదీన మధ్యప్రదేశ్ లోని ఒక మారుమూల గ్రామంలో జన్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనందరికీ ఆదర్శప్రాయుడిగా చరిత్రలో నిలిచి ఉంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది జే .ఆంజనేయులు వి. శ్రీనివాసు సంధ్యారాణి నరసింహ, ఫహీం తదితరులు పాల్గొన్నారు.



# కోట్లాది బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## తెలంగాణ మోడల్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాక మల్లు యాదవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట**

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన రాజ్యాంగం ద్వారా కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు యాదవ్ తెలిపారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం చౌరస్తా వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన మహనీయుడనీ కొనియాడారు.మనుషులను మనుషులుగా చూడలేని పరిస్థితుల్లో ఉన్న ఈ సమాజంలో కుల,మత భేదాలు లేని సమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని తెలిపారు. దళితులు, గిరిజనులు, బహుజనులు, మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు అపారమని, భారతదేశానికి దిక్సూచి లాంటి మేధావిగా ఆయన నిలిచారని కొనియాడారు. కోట్లాది బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడిగా అంబేద్కర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.బోధించు, పోరాడు, సంఘటితమవ్వు"ఈ మూడు మాటలే సమాజ మార్పుకు మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారని తెలిపారు. అంబేద్కర్ పేదల పాలిట దేవుడు గా, అభాగ్యుల జీవితాల్లో ఆశాకిరణం గా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురుకుల టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్ , మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు రమేష్, సైదులు, మల్లయ్య, మధుసూదన్, వీరభద్రం, లింగరాజు, సూర్యగౌడ్, సుధాకర్, వాసు, శ్రీను, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్

## చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం

## డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ ఖ్యాతి పొందారు.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**నీలగిరి వార్త, సూర్యాపేట**

బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ అని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని నిరూపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖమ్మం క్రాస్ రోడ్ కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభా వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ విద్యాభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ కు మనము ఋణపడి ఉంటామని ఉద్బోధించారు. ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదువుకొని న్యాయ, ఆర్థిక, సామాజిక, సాంఘిక వంటి అనేక శాస్త్రలు చదివారని, లండన్ లో ఎకనామిక్స్ చదివి ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేసుకున్నారు. వెనుకబడిన,





బడుగు, బలహీన, వెనుకబడిన, మైనార్టీల వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టిందని, తొండ, చిలుకూరు, గడ్డిపల్లి లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం ఒక్కొక్క స్కూల్ కు రూ. 200 కోట్ల ఖర్చు చేస్తుందని వివరించారు. అదే విధంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, గొప్ప మహానీయుడు, అని కొనియాడారు. బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలతో పాటు స్త్రీలకు కూడ అనేక హక్కులు కల్పించారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈ స్థానంలో ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, ఏ ఐ సి సి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి కొల్లి లత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, జిల్లా అధికారులు, తాసిల్దార్ కృష్ణయ్య, డిసిసి ప్రెసిడెంట్ గుడిపూడి నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, నాయకులు బొల్లెద్దు వీరయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ములకలపల్లి రాములు, డాక్టర్ రామ్మూర్తి, పల్లెటి లక్ష్మణ్, టిఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గోగువారిగూడెం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలి: మిర్యాలగూడ తాసిల్దార్ పి. శ్రీనివాస్

**నీలగిరి వార్త //ఏప్రిల్ 14/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**



గోగువారిగూడెంలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరగగా ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ తాసిల్దార్ పార్థు నంది శ్రీనివాస్ పాల్గొని సెంటర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగాఅంబేద్కర్ చేసిన సేవలు భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన కృషి సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం గురించి ప్రసంగించారు. అనంతరం గ్రామపంచాయతీ దగ్గర జరిగిన వేడుకల్లో సర్పంచ్ కొండా అరుణ – సోమయ్య సమక్షంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ముద్దం నాగరాజ్, పంచాయతీ సెక్రెటరీ జగదీష్, గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు, అయినంపూడి సాంబశివరావు, సంక్రాంతి శ్రీనివాసరావు, బందన కంటి ద్రోణాచారి, మైలపల్లి వెంకటేశ్వరరావు, లేళ్ళ రామారావు, ఊట్ల సైదారావు,కొండ సతీష్, పురం జానీ, నామ అశోక్,బండ్ల నరేష్ మేకల రఘు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుతో అంబేద్కర్ కాలనీ పేరు సార్ధకం

## - సూర్యాపేట 9వ వార్డులో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

## - అంబేద్కర్ అందించిన రాజ్యంగమే దేశానికి శ్రీరామరక్ష

**నీలగిరి వార్త, సూర్యాపేట**

తాను పుట్టి పెరిగిన తన 9వ వార్డు అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నది తన చిరకాల వాంచ అని అది నేటితో సఫలమైందని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుతో అంబేద్కర్ కాలనీ పేరు సార్థకమైందని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా 9వ వార్డు అంబేద్కర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత, ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్నలతో కలసి ఆవిష్కరించుకొని మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామరక్ష అని నేడు మనం పొందుతున్న రిజర్వేషన్ ఫలాలు ఆయన అందించినవే అన్నారు. ప్రపంచ దేశాలు తిరిగి అన్ని దేశాల రాజ్యాంగాలను పరిశీలించి అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా గొప్ప రాజ్యాంగాన్ని బారతదేశానికి అందించిన మహానుబావుడు అంబేద్కర్ అన్నారు. ఆయన అందించిన రాజ్యాంగంతోనే తాను కౌన్సిలర్ గా మున్సిపల్ చైర్ పర్సన్ గా సూర్యాపేట పట్టణ ప్రజలకు సేవ చేసే బాగ్యం కలిగిందన్నారు. అందరి భాగస్వామ్యంతో 9వ వార్డులో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం




ఆనందంగా ఉందని సహకరించిన ప్రజాప్రతినిధులకు, వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ ఇందుశ్రీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన కమిటీ అధ్యక్షులు దుబ్బాక సుదర్శన్, ఉపాధ్యక్షులు కొచ్చర్ల శివ, అనుములపురి నవీన్, దుబ్బాక జానీ, దుబ్బాక రాజు, అనుములపూరి రాంబాబు, కొచ్చర్ల మహేష్, పగడాల క్రాంతి, అనుములపురి జానకిరాములు, మద్దూరి కుమార్, అనుములపురి నాగరాజు, నిమ్మ ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


# కోట్లాది బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## తెలంగాణ మోడల్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాక మల్లు యాదవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన రాజ్యాంగం ద్వారా కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు యాదవ్ తెలిపారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం చౌరస్తా వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన మహనీయుడనీ కొనియాడారు.మనుషులను మనుషులుగా చూడలేని పరిస్థితుల్లో ఉన్న ఈ సమాజంలో కుల,మత భేదాలు లేని సమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని తెలిపారు. దళితులు, గిరిజనులు, బహుజనులు, మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు అపారమని, భారతదేశానికి దిక్సూచి లాంటి మేధావిగా ఆయన నిలిచారని కొనియాడారు. కోట్లాది బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడిగా అంబేద్కర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.బోధించు, పోరాడు, సంఘటితమవ్వు"ఈ మూడు మాటలే సమాజ మార్పుకు మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారని తెలిపారు. అంబేద్కర్ పేదల పాలిట దేవుడు గా, అభాగ్యుల జీవితాల్లో ఆశాకిరణం గా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురుకుల టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్ , మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు రమేష్, సైదులు, మల్లయ్య, మధుసూదన్, వీరభద్రం, లింగరాజు, సూర్యగౌడ్, సుధాకర్, వాసు, శ్రీను, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 14:**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని డాక్టర్ బి ఆర్,అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సై కె, లింగారెడ్డి అరైవ్ – అలైవ్ నినాదంతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని అతివేగం వాహనాలు నడపరాదని హెల్మెట్ సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని ట్రాఫిక్ రూల్స్ రోడ్డు సేఫ్టీ ప్రమాణాలుపాటించాలని మైనర్లకు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితిలోనూ వాహనాలు ఇవ్వకూడదని లెలిపారు ఇలాంటి సంఘటనలు చట్టపరమైన నేరమని రూల్స్ అతిక్రమించిన వారికి జరిమాముతో పాటు శిక్షకు గురవుతారని ప్రతిజ్ఞ చేయించారు మండల పరిధిలోని ప్రమాదకర మూల మలుపుల వద్ద సైన్ బోర్డులు వేగ నియంత్రణ స్టాపర్లు ఏర్పాటు చేశారు వాహనదారులు మూలం మలుపుల వద్ద అప్రమత్తంగా ఉండాలని వేగాన్ని నియంత్రంచి ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పివీఎస్ ఆర్కే శర్మఎస్ఐ చంద్రారెడ్డి నాంపల్లి సర్పంచ్ నక్క చంద్రశేఖర్ మహ్మదపురం సర్పంచ్ బొమ్మ సంతోష ఉపసర్పంచ్ మారేపల్లి సైదమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# దేవరకొండ మున్సిపాలిటీలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను దేవరకొండ మున్సిపాలిటీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్భంగా కమిషనర్ పూర్ణచందర్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం ప్రపంచ దేశాలు సైతం కీర్తిస్తున్నాయని అన్నారు. చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగిన గొప్ప సంఘసంస్కర్త అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేరేడుగోమ్ము గ్రామపంచాయతీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నేరడు గొమ్ము దేవరకొండ నీలగిరి వార్త**



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నేరడు గోమ్ము సర్పంచ్ పులి కంటి సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో గర్వించదగిన గొప్ప రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలజర్ల శ్రీను , సెక్రెటరీ శ్రావణ్ కుమార్ , రెండో వార్డు శివ, ఐదవ వార్డ్ అమృత, ఎనిమిదవ వార్డు మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య తండాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని సూర్య తండాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 వ, జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నేనావత్ కవిత లచ్చిరాం నాయక్ ఆధ్వర్యంలో పాలకవర్గం కార్యదర్శి తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ద్వారానే ఈ రాజ్యాంగం నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోర్ర రవీందర్ నాయక్ వార్డు సభ్యులు కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసిన సూర్య తండా సర్పంచ్ నేనావత్ కవిత లచ్చిరాం నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని సూర్య తండ గ్రామంలో ఆడబిడ్డ పెళ్లి కానుకగా అందించేటువంటి కళ్యాణ లక్ష్మి కానుక ఒక లక్ష 116 రూపాయల లక్ష్మి కానుకలను సర్పంచ్ నేనావత్ కవిత లచ్చిరాం నాయక్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసాగా ఉందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు నేనావత్ హేమీ కొర్ర మోతీ తదితరులు ఉన్నారు.



# ఈ శతాబ్దపు మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

ఈ శతాబ్దపు మహా మేధావి,కోట్లాది బ్రతుకుల్లో భరోసాగా అన్నపు కంచంలో మెతుకై మెరిసిన అన్నార్తుల ఆశా దీపమైన మహనీయుడు డా బి.ఆర్. అంబేద్కర్ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని ఆయన కొనియాడారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్ల , అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 14:**

మండలంలోని దామెర గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ భారతదేశంలో గర్వించదగిన గొప్ప రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాటగోని శంకర్ దామెర సహదేవ్, సెక్రెటరీ ఏ, శ్రీనివాసరెడ్డి వార్డు సభ్యులు పూదరి సైదులు యాదమ్మ, బచ్చనబోయిన శంకర్ మండల అనిల్ యాదయ్య గ్రామ పెద్దలు సింబ్బది తదితరులు పాల్గొన్నారు.



# షెడ్యూల్ కులములు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదినాన్ని పురస్కరించుకొని షెడ్డులు కులముల అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ డబ్ల్యూ ఓ జి. కరుణ శ్రీ బస్టాండ్ వద్ద ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన స్ఫూర్తి ఎందరికో ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఎన్నో పుస్తకాలను రచించి దేశంలోనే అతి గొప్ప మహనీయుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు రుణాదేవి, నాగరాజు ,ప్రశాంతి, దిలీప్ కుమార్ ,మొహమ్మద్, ఫోర్త్ క్లాస్ సిబ్బంది సాబుద్దీన్, మల్లేష్, సంజీవ్ కుమార్, శ్రీరాములు ,లక్ష్మయ్య ,ఇసాక్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టం

**:మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**ˇండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 14:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన రాజ్యాంగాన్ని రచించాడని, బిఆర్ అంబేద్కర్ పెట్టిన రిజర్వేషన్ల బిక్ష వల్ల ఈరోజు ఎంతోమందికి సర్పంచులు గాని ఇతర ఉన్నత పదవులు వచ్చాయని అన్నారు. ఆయన స్ఫూర్తితో చిన్న రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని, అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడిచి కెసిఆర్ సారధ్యంలో మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. కుల వివక్ష లేకుండా అందరూ సమానమే అని తెలిపి అందరినీ ఒకటి చేసిన అంబేద్కర్ మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. స్వతంత్ర భారతదేశనికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా అనేక సేవలు అందించడానికి కొనియాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు రావాలని కొట్లాడి సాధించినాడని తెలిపారు.ఆయన ఏ ఒక్కరికి,ఏ కులానికి సొంతం కాదని అంబేద్కర్ అందరివాడు అని కొనియాడారు. ఆయన చేసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ తెచ్చుకుని ఈరోజు ఇంత అభివృద్ధి జరుగుతుంది. ఇప్పుడు ఆయన అందరికీ మహానుభావుడు మాత్రమే కానీ రానున్న బావితరాలకు శ్రీరాముడు, వెంకటేశ్వర స్వామి లాగా ఆయన ఫోటో ప్రతి ఇంట్లో పెట్టుకుని దేవుడులా పూజిస్తారని అన్నారు. అంబేద్కర్ అందరికీ జ్ఞానం పెంచుకోవాలని దీనివల్ల అందరూ చదువుకొని, చదువుకుంటేనే ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. ఆయన రాజ్యాంగం రాయడం పట్ల ఆయన స్ఫూర్తితోటే ఈరోజు ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు వచ్చాయని తెలిపారు. ? నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి?అంబేద్కర్ స్ఫూర్తితో కొట్లాడే సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో ఇంటింటికి తాగునీరు, కరెంటు నిరంతరాయంగా వచ్చేవని కానీ ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే పర్యవేక్షణ లోపం వల్ల చాలా ఇండ్లకు కృష్ణా జలాలు రావడం లేదని అన్నారు. అదేవిధంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కోరారు. రైతులు వరి ధాన్యం కోసిన తర్వాత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు అన్ని కష్టాలే ఉన్నాయని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ తో గాని సంబంధిత మంత్రులతో గాని మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా మనకు వచ్చే సాగునీటి విషయంలో కూడా ప్రభుత్వంతో మాట్లాడాలని, మునుగోడుకు ఎలాగైనా సాగునీరు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, సర్పంచ్ బొమ్మల సుగుణమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం మాధవి వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు, బిఆర్ఎస్ నాయకులు ఎత్తపూ మధుసూదన్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరీ సత్తయ్య, ఉప సర్పంచ్ సరికొండ ముత్యాలు, అంబేద్కర్ విగ్రహ నిర్వాహకులు పందుల రాజు, బొమ్మల సురేష్, బొల్లెద్దు శశిధర్, పందుల రమేష్, బొల్లెద్దు వెంకటేష్, పందుల రవి, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**ఎస్ఐ ఎం.సంజీవరెడ్డి**

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 14:**

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి నియమాలను పాటించాలని గట్టుపల్ ఎస్సై ఎం సంజీవరెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఐ సంజీవరెడ్డి అరైవ్– అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై" పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని,డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడరాదని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని,అతివేగంగా వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెంట్, సీట్ బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని, మైనర్లకు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు.ఇలాంటి ఘటనలు చట్టపరమైన నేరమని అన్నారు.రూల్స్ అతిక్రమించిన వారికి జరిమానాతోపాటు, శిక్షకు గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ రాములు,సర్పంచ్ నామని జగన్నాథం,దండు యాదగిరిరెడ్డి, దోర్నాల భరద్వాజ్, ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య,ఇడం కైలాసం వార్డు సభ్యులు, పున్న కిషోర్ ,కర్నాటి వెంకటేశం,పెదగని నరేందర్ ,నారని జగన్ ,పున్న ఆనంద్, శివ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ : పాగర్తి సుధాకర్.

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో భారతరత్న, భీంరావ్ రాంజీ అంబేద్కర్ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా పైనంపల్లి,చెరువుమాదారం , భైరవునిపల్లి, నేలకొండపల్లి గ్రామాల్లో వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు,అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి చేశారనీ, న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని ,మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశారనీ,భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని అన్నారు, యువత ప్రతీ ఒక్కరూ బాబా సాహెబ్ గారినీ అడుగు జాడల్లో నడవవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామక్రిష్ణ, మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, పుట్టా సత్యనారాయణ,కొడమగుండ్ల స్వామిదాస్, తంగెళ్ళ సతీష్, గెల్లా చక్రపాణి, పిట్టల సూరిబాబు, మూడు రమేష్, కారంగుల వీరయ్య తదితరులు పాలుగోన్నారు...

# క్యాంపు ఆఫీస్ లోబి .ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యను ఆయుధంగా చేసుకుని,ఉన్నత చదువులు చదివి, భారత దేశంలోనే అత్యంత విద్యావంతులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారన్నారు.స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని రచించి, దేశ పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వారు తెలిపారు.విద్య ద్వారానే మన హక్కులను సాధించుకోగలమని అంబేద్కర్ నిరూపించారని వారు చెప్పారు.అంబేద్కర్ న చూపిన మార్గంలో నడుస్తూ, సమానత్వంతో కూడిన, అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మండల సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, పార్టీ నాయకులు పాలుగోన్నారు..



# టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధికార ప్రతినిధి గా నియామక పత్రం అందుకున్న బచ్చలకూరి నాగరాజు.

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో టీపీసీసీ అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,లోక్ సభ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్,మట్ట రాగామయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ,మాజీ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గార్ల చేతుల మీదుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి గా నియామక పత్రాన్ని బచ్చలికూరి నాగరాజు అందుకున్నారు....



# మహనీయుడుకు ఘన నివాళులు

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. మండలం లోని వివిధ గ్రామాలలో పంచాయతీ, ఆయా పార్టీల కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన సేవలను వివరించారు. అచార్లగూడెం లో సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమున్ని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోనాయిగూడెం లో దళిత సంఘాల ఆధ్వర్యంలో చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేలకొండపల్లిలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, ఎస్సై సంతోష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందరావు, బట్టపోతుల ప్రకాషం, కడియాల నరేష్.. వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతో ఏదైనా సాధించవచ్చు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో విద్య తో ఏదైనా సాధించవచ్చునని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం లో 470 మార్కులకు గాను, 462 మార్కెలు సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన జంగిలి గౌతమ్ ను ఘనంగా సన్మానించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...చదువు ను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూదించారు. గౌతమ్ ఎంపీసీ లో 462 మార్కెలు సాధించి రాష్ట్ర స్థాయి. లో నిలవటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నాడు. ఇరు తల్లిదండ్రులకు, ఇటు గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాకోత్ కవిత, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, బీజేపీ మండలాధ్యక్షుడు సుధాకర్. గ్రామ పెద్దలు మాలోత్ అయోధ్య రామయ్య. శాగూల్సెంగ్ రావెళ్ల కోటేశ్వరరావు, జాల నాగేశ్వరరావు, రామావరప, రామారావు. మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అపరమేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో గల ప్రభుత్వ హాస్పిటల్ లో అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. నేలకొండపల్లికి చెందిన వ్యాపారవేత్త కనమర్లపూడి రమేష్-అరుణల మనుమడు గోళ్ళ సాకేత్ పుట్టినరోజు సందర్భంగా పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపరమేధావి గుగ్గిళ్ల దివ్యమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి రోగులను పరామర్శించారు. రోగుల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభిమానుల సంఘ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు 4 వేదికల మీద పండ్లు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ, మాస్ లైన్ మండల నాయకులు పగిడికత్తుల రామదాసు, అభిమానుల సంఘం రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోల వెంకటేశ్వర్లు, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, కుక్కల ప్రభాకర్, హీరాలాల్, తదితరులు పాల్గొన్నారు..



# వరంగల్ నగరంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## వాల్గొన్న మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

భారతరత్న డా.దీ= అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని కాశీబుగ్గ సెంటర్ లో గా అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్యశారధ , మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ కూడా హాజరై పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కార్యక్రమానికి హాజరైన వ్యక్తులచేత రోడ్ భద్రతపై ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్, పీసీసీ సభ్యులు నల్లగొండ రమేష్, నగర మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళి గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్‌సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్,జన్ను రవి, దామెర సర్వేశం,ధూపం సంపత్, జన్ను ఆరుణ్ బిల్లా శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోరంట్ల రాజు, యూత్ కాంగ్రెస్ తూర్పు అధ్యక్షులు ఎండి సలీం, వరుణ్ ఎన్ ఎస్ యు ఐ నగర మాజీ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి , ఓ బీసీ సెల్ కోఆర్డినేటర్ కోదాటి అనిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాముల బాబు బొలుగోడ్డు శ్రీనివాస్, భైరబోయిన చంద్రమౌళి, జంజీరాల వేణు, వెల్దండి లక్ష్మణ్, కేశెట్టి వేణు, తోట బాలరాజు, ఈటల ఉమేందర్, ఈసంపల్లి ప్రభాకర్, గుండేటి సతీష్, గజ్జల లింగమూర్తి, కొత్తపల్లి రాజ్ కుమార్ చిరంజీవి, ఎండి మస్తాన్ డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్ కుమార్ మంద సన్నీ ఇనుగాల బాబు, బత్తుల వినోద్ కుమార్, ఐలోని వెంకన్న కుసుమ మురళి బండ్ల సురేందర్ ఎండి పాషా, ప్రదీప్, మార్త ఆంజనేయులు నరిగే శ్రీనివాస్, నెల్లుట్ల ఎల్లయ్య, పెండ్యాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి రసజ్ఞను సన్మానించిన డిఐఈఓ.

వరంగల్ బ్యూరో, నీలగిరి వార్త :

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో అత్యున్నత మార్కులు సాధించిన వరంగల్ పోచమ్మ మైదాన్ లోని ఎస్.ఆర్ గర్ల్స్ కళాశాలల విద్యార్థిని దివ్వెల రసజ్ఞను వరంగల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి డిఐఈఓ డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ అభినందించారు. మంగళవారం స్థానిక ఎల్.బి. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో 470 మార్కులకు గాను 465 మార్కులతో అన్ని సబ్జెక్టులలో అత్యధిక మార్కులు సాధించిన రసజ్ఞను శాలువాతో సత్కరించి అభినందించారు. డీఐఈఓ మాట్లాడుతూ పదవ తరగతిలో స్కూల్ టాపర్ గా నిలిచిన రసజ్ఞ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలోనూ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించడం హర్షణీయం అన్నారు. ద్వితీయ సంవత్సరం కూడా మరింత మెళకువతో ఐఐటీలో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలని డిఐఈఓ శ్రీధర్ సుమన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు దివ్వెల పూర్ణచందర్, రామ్ సాయేష్, అధ్యాపకులు కేశవరెడ్డి, రఫీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# విశ్వనాధ కాలనీలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



135వ, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం విశ్వనాధ కాలనీ శంభునిపేట యందు కాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఏర్పాటు చేసి పూలమాల ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఆకారపు రాజగోపాల్ రావడం జరిగింది వలపదాసు కృష్ణ అంబేద్కర్ ఐక్యవేదిక ప్రతినిధి కత్తి సాంబయ్య రిటైర్డ్ హెచ్ఎం సత్యనారాయణ ౹ూ× , కర్నే వాసుదేవ్ బిజెపి నాయకులు, సింగర్ ఎల్లన్న , వడ్లకొండ జగన్నాథం , పోలెపాక జనార్దన్, మండల పరిషరాములు , ధర్మపురి రాజ గోవింద సార్,నిహారిక మైదం సుదర్శన్,పేర్న భరత్,గోపి, పాండు తదితర స్థానిక ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

# 40వ డివిజన్లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



అణగారిన వర్గాల ప్రయోజనం కోసం అంటరానితనం నిర్మూలన కోసం పోరాటాలు చేసిన కోట్లాది భారతీయుల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నేటి తరం ప్రజలు కొనసాగించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కరీమాబాదులోని ఎస్కే గౌడ్ కళాభవన్లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సింగారపు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి కేకును కట్ చేసినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ అంబేద్కర్ బాల్యదశంలో ఉన్నప్పుడు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని అటువంటి మహనీయులు భారతదేశానికి రాజ్యాంగం రూపొందించడం వలన నేడు అన్ని వర్గాల ప్రజలు తమ హక్కులను వినియోగించుకుంటున్నారని ఆయన అన్నారు ఈ జయంతి కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సింగారపు కృష్ణ నాయకులు బసికే కోమల పారి శుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# తూర్పు కోటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ





.అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు నడవాలి.

మాజీ ఎంపీ పసునూరు దయాకర్ పిలుపు..

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఖిల్లా వరంగల్: కిలా వరంగల్ తూర్పు కోట జంక్షన్ లో ఆదర్శనగర్ కాలనీ పెద్దలు యూత్ పిల్లల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం తూర్పు కోట లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన అంబేద్కర్ విగ్రహం మాజీ ఎంపీ పసునూరి దయాకర్ చేతుల మీదుగా శిలాఫలక ఆవిష్కరణ మరియు విగ్రహ ఆవిష్కరణ జరిగింది. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మాజీ ఎంపీ పసునూరి దయాకర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు, స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, మాజీ డిప్యూటీ మేయర్ కక్కే సారయ్య, మాజీ పిఎస్ఎస్ చైర్మన్ అచ్చ వీరేష్ బాబు తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది.

అనంతరం స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ నాడు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని, పేదరికం ఎదుర్కొని వెన్ను తిరగకుండా ఎంతో దీక్షతో చదువు కొని దేశం గర్వించదగ్గ స్థాయికి ఒక దళిత సామాజిక వర్గం నుంచి నిలబడిన మహా మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఈరోజు దేశం నడుస్తుందంటే అది రాజ్యాంగం వల్లనే అంతటి రాజ్యాంగాన్ని నిర్మించిన మహా మేధావి డాక్టర్ అంబేద్కర్ అని కొని ఆడారు కేవలం దళితుల వాడే కాకుండా వెనుకబడిన తరగతులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వర్గాలకు రాజ్యాంగంలో అవకాశాలు కల్పించి అందరిని సమాజంలో ముందుకు తీసుకు వచ్చినటువంటి నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తితో నేటి యువత చదువు మీద ప్రత్యేక శ్రద్ధ చూపించి మత్తు ప్రాణయాలకు జూదంకు తదితర చెడు లక్షణాలకు దూరంగా ఉంటూ దేశ అభివృద్ధిలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదర్శనగర్ తూర్పుకోట వాసులు ఎవరి మీద ఆధారపడకుండా స్వచ్ఛందంగా ఇంత ఖర్చుతో కూడిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఎంతో ఆదర్శంగా తీసుకొని నేడు ఇంత ఘనంగా ఆవిష్కరించినందుకు ఆ బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ డిప్యూటీ మేయర్ కక్కే సారయ్య, మాజీ పిఎస్ఈఎస్ చైర్మన్ అచ్చా వీరేష్ బాబు, ఎం సిపిఐ నాయకులు నర్ర ప్రతాప్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సంగారబోయిన విజయ్, కాంగ్రెస్ అధ్యక్షులు బోయిన దూడయ్య, బెడద వీరన్న సిపిఐ నాయకులు గన్నారపు రమేష్ లు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తూర్పుకోట ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు నేటితో ఆ కోరిక తీరిందని తూర్పు కోటలో కులాలకు మతాలకు వ్యతిరేకంగా అందరూ బంధువుల్లా కూడి ఉంటారని నేటి నుండి అంబేద్కర్ స్ఫూర్తితో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోనియాడారు..

అనంతరం విగ్రహ దాత మైదం ప్రభాకర్, మైదం ప్రకాష్ కుటుంబాలకు అతిథుల చేత సన్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్థానిక ఆదర్శనగర్ కాలనీ పెద్దలు మరియు వివిధ పార్టీల నాయకులు మీసాల ప్రకాష్, క్యాతం రవీందర్, బాల్ ని సురేష్ కార్పోరేటర్, కుర్మిళ సంపత్, క్రాంతి, వేణు, రాజు, సంగారబోయిన చందర్, బంగారు శ్రీనివాస్, అల్లం కేశవరాజ్, బోలుగొడ్డు శ్రీనివాస్, హర్షం రాంబాబు, సిరా బోయిన ఎల్లయ్య సార్, జెట్టబోయిన స్వామి సార్, కలకోట్ల కుమార్, గొర్రె శేఖర్, బరిగల ప్రభాకర్ , బరిగల రవీందర్, భోలేశా, రాంబాబు పత్రీ, సంఘర్బోయిన రాజేష్, బిల్ల కిషోర్, కోడూరు యాకోబ్, మాదాసు మధు, మైదం లత అభిషేక్, చుక్కా రాజు, బేర వేణు,మంద శ్రీధర్ రెడ్డి, గన్నారం రఘు బరిగేల శ్రీను, బరిగేలా పూర్ణ, బరిగల అరవింద్ లతోపాటు లిఅంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ యూత్ జన్ను రాజు గన్నారపు రాజేష్ కలకోట్ల కరుణాకర్ బరిగల విక్రం ఆరూరి క్రాంతి గన్నారపు అన్వేష్ గుండేటి మధు మిద్దపాక రాకేష్ గన్నారపు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు అంబేద్కర్ ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివి.

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ కేవలం దళిత నాయకుడు మాత్రమే కాదని ఆయన దేశంలోని ఉన్న అన్ని వర్గాల ప్రజలకు మార్గదర్శకుడని ఆయనను కేవలం కొన్ని వర్గాల ప్రజల మాత్రమే పరిమితం చేసే కుట్రలు ఈ దేశంలో జరుగుతున్నాయని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో 22 భాగాలు 8 షెడ్యూల్ 396 అధికరణలు ఉంటే అందులో కేవలం 12 అధికరణలు మాత్రమే ఎస్సీ ఎస్టీలకు అనుకూలంగా ఉన్నాయని మిగతా 384 అధికరణలు దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు ఇచ్చే విధంగా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా దేశంలోని పుట్టిన ప్రతి వ్యక్తికి 18 సంవత్సరాలు నిండగానే ఓటు హక్కు తప్పనిసరి చేయడంలో అంబేద్కర్ పాత్ర చాలా ముఖ్యమైనదని ఓటు హక్కు కేవలం భూస్వాములకు మాత్రమే ఉండాలని అలాగే పన్ను కట్టే వాళ్లకు మాత్రమే ఉండాలని అలాగే సమాజంలో అగ్రకులాలకు మాత్రమే ఉండాలని అప్పటి నాయకులు అన్నప్పుడు దానిని అంబేద్కర్ సమర్థించకుండా దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా 21 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు కల్పించాలని అప్పటి నాయకులతో పోరాడి ఓటు హక్కును సాధించి పెట్టిన ఘనత అంబేద్కర్కి మాత్రమే దక్కుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న దాదాపు 60 శాతం ఉన్న బీసీ వర్గాల ప్రజలకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం మొదట రిజర్వేషన్లు కల్పించిన ఘనత అంబేద్కర్ కి దక్కుతుందని అలాగే మండల కమిషన్ ఏర్పాటుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని జోగేంద్రనాథ్ మండల్ కమిషన్ దేశంలోని బీసీల యొక్క ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో బీసీల పాత్ర ఎలా ఉందో తెలుసుకోవడానికి ఏర్పాటు చేసి వారి స్థితిగతులు తెలుసుకున్న తర్వాత 27% రిజర్వేషన్లు మొదట బీసీలకే ఇచ్చిన మహానుభావుడు అంబేద్కర్ అని మంగళవారం వ్యాఖ్యానించారు. అంతేకాకుండా స్త్రీలకు సమాన హక్కులు కల్పించడంలో అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదిగా వర్ణిస్తూ దేశ పార్లమెంట్లో హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెట్టి పురుషులతో సమానంగా స్త్రీలకు ఆర్థిక రాజకీయ ఉపాధి అవకాశాలలో సమాన అవకాశాలు కల్పించే విధంగా చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నించగా అప్పటి నాయకులుగా చలామణి అవుతున్న వ్యక్తులు ఆ బిల్లు వీగిపోయేలాగా చేయడంతో మనస్థాపానికి గురైన అంబేద్కర్ తన కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి స్త్రీల పక్షపాతిగా నిరూపణ చేసుకున్న మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు అంతేకాకుండా స్త్రీల కి ప్రసూతి 18 వారల సెలవులు ఇందులో ఎనిమిది వారాలు గర్భవతిగా ఉన్నప్పుడు మిగతా పది వారాలు డెలివరీ అయిన తర్వాత



సెలవులు తీసుకుంటూ వారి జీవితం వచ్చే విధంగా చేసి స్త్రీ పక్షపాతిగా మరోసారి నిరూపణ చేసుకున్న మహనీయుడుగా చరిత్ర తెక్కిన వ్యక్తి అంబేద్కర్ ని తెలియజేశారు

# రంగశాయిపేటలో వైభవంగా హిందూ ధర్మ సమ్మేళనం.

## వక్తల సందేశాలు ఆకట్టుకున్నాయి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



రంగశాయిపేటలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై ధార్మిక చైతన్యాన్ని పెంపొందించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి, పొన్నపల్లి వెంకటరామ సోమరాజులు, బోయినపల్లి రాధా పాల్గొని ప్రసంగించారు.

స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి మాట్లాడుతూ:హిందూ ధర్మం ప్రపంచానికి శాంతి, సహనం, సత్యం అనే విలువలను బోధించే మహోన్నత సంప్రదాయమని పేర్కొన్నారు. ధర్మ పరిరక్షణ ప్రతి హిందువుకు బాధ్యత అని, కుటుంబ స్థాయిలోనే సంస్కారాలను పిల్లలకు నేర్పించాలని సూచించారు. ఆధ్యాత్మికతతో కూడిన జీవనం సమాజాన్ని సక్రమ దిశగా నడిపిస్తుందని తెలిపారు.పొన్నపల్లి వెంకటరామ సోమరాజులు మాట్లాడుతూ:హిందూ సమాజం ఐక్యంగా ఉంటేనే ధర్మం బలపడుతుందని చెప్పారు. సమాజంలో విభజనలకు తావివ్వకుండా పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంటి సంస్థలు హిందూ ధర్మ పరిరక్షణలో చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. యువత దేశభక్తితో పాటు ధార్మిక చైతన్యం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.బోయినపల్లి రాధా మాట్లాడుతూ:మహిళలు హిందూ ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. కుటుంబంలో విలువలు, సంప్రదాయాలు కొనసాగించడంలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సమాజ సేవలో మహిళలు ముందుకు రావడం ద్వారా ధార్మిక విలువలు మరింత బలపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూ సమాజం పట్ల గౌరవభావం, ఏకాత్మకత, స్వధర్మం పట్ల అంకితభావం, సేవా భావం వంటి అంశాలపై వక్తలు విశ్లేషణాత్మకంగా వివరించారు.

సమ్మేళనం ద్వారా హిందూ ధర్మంపై అవగాహన పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను బలోపేతం చేయాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# యం.జి.యం హాస్పిటల్ ఐ యన్ టీ యూ సి కమిటీ ఆధ్వర్యంలో

అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ.

సమానత్వ సమాజ నిర్మాణమే లక్ష్యమని ప్రతిజ్ఞ చేసిన నాయకురాళ్లు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ. సరళా రాణి నాయకత్వంలో, యం.జి.యం బ్రాంచ్ కమిటీ సెక్రటరీ ప్రీతి సజినీ అధ్యక్షతన, కోశాధికారి ఎం.డి. సల్మా ఉపాధ్యక్షురాలు ఎస్. రాజ్యలక్ష్మి ల ఆధ్వర్యంలో, వరంగల్ యం.జి.యం హాస్పిటల్ ఐ.ఎన్.టి.యూ.సి యూనియన్ కార్యాలయంలో డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు, నాయకురాళ్లు మాట్లాడుతూ, అంబేద్కర్ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో ఉన్న వివక్షలు, అసమానతల నిర్మూలన కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు."జుఎబఘ్వ... చాస్త్రఘ్వ... రాతీస్త్రుఅఅఓవ --- ఇదే సమాజ మార్పుకు మార్గం" అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా యం.జి.యం బ్రాంచ్ నాయకులు, నాయకురాళ్లు సమాన సమాజ నిర్మాణం కోసం కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2 సుజాత, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు నాగ కుమారి, తబీతా కుమారి, సుధీవన తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఉదయ్ కృష్ణ, మున్నారున్నిసా, లావణ్య, నాగమణి, ప్రమీల, స్పందన, మాధవి, సుజాత, గీత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలి:.

## నగర మేయర్ గుండు సుధారాణి.

## జిల్లా కలెక్టర్ తో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించిన మేయర్.

## రాజ్యాంగ స్ఫూర్తి తో సంక్షేమ పథకాల అమలు..

వరంగల్ బ్యూరో నీలాగిరి వార్త

అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాల్సిన అవసరం ఉందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు.

మంగళవారం భారత రత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో గల అంబేద్కర్ విగ్రహానికి హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పూల మాల సమర్పించి మేయర్ పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా అన్ని వర్గాల వారికి న్యాయం చేసే విధంగా రాజ్యాంగాన్ని రచించడం అందులో విద్యకు అత్యంత ప్రాధాన్యాన్ని కల్పించడం విద్యా హక్కు, ఓటు హక్కు కల్పించడం జరిగిందని ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ జయంతి ని నాలెడ్జ్ డే (విజ్ఞాన దినోత్సవం) గా జరుపుకోవడం జరుగుతుందని, అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహిస్తున్నారని విద్య కు అనుకూలం లేని కాలం లో ప్రతికూలం గా మార్చుకొని ఉన్నత విద్య ను అభ్యసించి రాజ్యాంగాన్ని రచించే స్థాయి కి ఎదిగారని ఎస్ సి, ఎస్ టి లకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు సమాజం లోని అన్ని వర్గాలకు న్యాయం చేశారని ఆయన ఆశయ సాధనకు పని చేయాల్సిన అవసరం ఉందని ఆ దిశగా ముందుకు సాగాలని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళ సాకారం కావడానికి ఆయన రాసిన రాజ్యాంగమే కారణం అని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధం గా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి రాజ్యాంగమే స్ఫూర్తి అని కొనియాడారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగం గా నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమం లో పాల్గొని ఏర్పాటుచేసిన ప్రతిజ్ఞ లో మేయర్ కలెక్టర్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి హెచ్ ఓ రమేష్ పి ఆర్ ఓ ఆయుబ్ అలీ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ జే ఏ సి అధ్యక్షులు బోట్ల రమేష్ గౌరవ అధ్యక్షులు బాకం సంతోష్ ఎల్పుల ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.



# 32వ డివిజన్లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

32 డివిజన్ లో అంబేద్కర్ భవనంలో బిఆర్ నగర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి అంబేద్కర్ విగ్రహానికి మరియు కట్టయ్య సార్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ జండా ఊపి ప్రారంభించిన కార్పొరేటర్ పల్లం పద్మా రవి ఈ సందర్భంగా కార్పొరేటర్ పల్లం పద్మా రవి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా కుల రహిత మతరహిత సమాజాన్ని నిర్మించాలని దేశంలో అణగారిన ప్రజల కోసం వారి హక్కులకు కోసం పోరాడిన మహా వ్యక్తి అని కొనియాడారు దేశంలో నీల్ లాల్ మరియు మూడు రంగుల జెండా లు కలిసి రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారుఅదేవిధంగా దళిత రత్న బొమ్మల కటయ్య సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు వీరికి నిజమైన నివాళులు కుల మత రహిత సమాజాన్ని నిర్మించినప్పుడే సరైన నివాళులు అని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బొమ్మల అంబేద్కర్ మాజీ కార్పొరేటర్ కత్తెరసాల వేణు నాగపూరి సంజయ్ బాబునీలం మల్లేశం తరాల రాజమణి కడారి కుమార్ బ్రహ్మం శ్రీను అనిల్ కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి రోజున రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ

## ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో 'రహదారి భద్రత' ప్రధాన అంశంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యాన్ని చేరాలనే లక్ష్యంతో (అరైవ్ – అలైవ్) రహదారి భద్రత అవగాహన ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమ ముగింపులో కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక బాధ్యతతో పాటు ప్రాణ రక్షణ కూడా ముఖ్యమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే ప్రమాదాలను నివారించగలమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.జాయింట్ కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ.. ఇలాంటి చైతన్య కార్యక్రమాలు సమాజ అభ్యున్నతికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమా రాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి జె. శ్రీనివాస్, అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ కు నివాళులు అర్పించిన బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్...

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మహాత్మ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహాత్మా నగర్ గ్రామ పారిశుద్ధ కార్మికులకు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర గా, బిజెపి నాయకులు, కార్యకర్తలు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి, వేల్పుల ఓదెలు, రామిడి మహేందర్ రెడ్డి, పిట్టల మహేష్, మహాత్మా నగర్ గ్రామస్తులు పాల్గొన్నారు..మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ను సన్మానించిన రామకృష్ణ కాలనీ బిజెపి నేతలు..తిమ్మాపూర్ మండల బీజేపీ నూతన అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన చింతం శ్రీనివాస్ ను రామకృష్ణ కాలనీ గ్రామ బిజెపి నేతలు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వర చారి, బూత్ అధ్యక్షులు కోతి రాజు, రేగూరి సుగుణాకర్, సిద్ధ చిరంజీవి తో పాటుగా సీనియర్ బీజేపీ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి,దుర్గుంటి శేఖర్ రెడ్డి, ఎడ్ల భూంరెడ్డి,వేల్పుల ఓదయ్య,సోన్నాకుల తాపాల్. శ్రీనివాస్, రాజు,తాళ్లపెల్లి మల్లయ్య,శాబోలు గణేష్, అలువాల లింగమూర్తి,భూతం దేవ్, బాలాజీ, తుర్పాటి శ్రీనివాస్, పోలవేణి ఓదెలు,బోళ్ల శంకర్, గంగు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఒక దర్శనిక నాయకుడు, సాంఘిక సంస్కర్త

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా సహ సంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ మాట్లాడుతూ. .భారతమాత ముద్దుబిడ్డ , భారతరత్న , రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక దార్శనిక నాయకుడు, సాంఘిక సంస్కర్త అని ఆర్ఎస్ఎస్ జిల్లా సహసంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ కొనియాడారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ బాధ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎలగందుల సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి తీవ్రమైన కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ, తన అద్భుతమైన విద్యా విజయాల ద్వారా ఆ సవాళ్లను అధిగమించి రాజ్యాంగ రూపకర్త అయ్యారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క అత్యంత ప్రసిద్ధ నినాదం " చదువుకోండి, పోరాడండి, సంఘటితం అవ్వండి ." ఈ శక్తివంతమైన మూడు పదాల సందేశం సామాజిక సంస్కరణలకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన దేశ అత్యున్నత చట్టమైన రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన పోషించిన అసాధారణ పాత్ర కారణంగా డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడయారన్నారు. "స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వాన్ని బోధించే మతం పట్ల హిందూ శబ్దానికి . హిందుత్వానికి విస్తృతమైన సమగ్రమైన నిర్వచనం ఆ రోజుల్లోనే అంబేద్కర్ ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. చివరగా అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించారని తెలిపారు. ఈకార్యక్రమంలో విభాగ్ ప్రచారక్ భానుచందర్ , విభాగ్ ప్రచార ప్రముక్ శంకరయ్య , మండల కార్యవాహ్ కామారపు ప్రసాద్ స్వయంసేవక బంధువులు పాల్గొన్నారు. మాధవ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కరీంనగర్లోని కేశవ నిలయం లో సమితి ప్రధాన కార్యదర్శి కామరపు ప్రసాద్, సభ్యులు ఎల్లశీకి జలపతి రావు సంఘ ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం జరిగింది.




# టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం మార్గదర్శకమని పేర్కొన్నారు. మన ఆశయాలనుఅనే సమాజంలో ముందుకు తీసుకు వెళ్ళవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఆయన చూపిన మార్గంలోనే సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు డాకూరి మోహన్, తెడ్డు సాయిలు, పట్నం నర్సింలు, హరీష్ ( చిన్న ), సుంకరి సంజీవులు, శ్రీకాంత్, సాయిబాబా, రాజు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్జీవో కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

## టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక టీఎన్జీవోస్ సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో... ఘనంగా నివాళులు అర్పించారు సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసినారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వానికి మార్గదర్శిగా నిలిచారని పేర్కొన్నారు. "విద్య, సంఘటితం, ఆందోళన" అనే ఆయన సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. అలాగే "నోరులేని మేకలను మాత్రమే బలిచేస్తారు... గర్జించే సింహాలను ఎవరూ బలి ఇవ్వలేరు" అని పేర్కొంటూ, "అజ్ఞానవంతుడు మోసపోతాడు... విజ్ఞానవంతుడు మోసపోడు" అనే సూత్రాన్ని అంబేద్కర్ బలంగా విశ్వసించారని, తాను కూడా అదే మార్గంలో నడవాలని పునరుద్ఘాటించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చైతన్యంతో, స్వాభిమానంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, జిల్లా నాయకులు గంగారపు రమేష్, శంకర్ యాదవ్, సరిత, శైలజ, అజ్గార్ అలీ, కొండయ్య, అనిల్ కుమార్, సుధాకర్ రెడ్డి, పవన్ కుమార్, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# యశోద హాస్పిటల్ లో మహిళా ప్రాణాలను వెనో ఎక్మో ద్వారా కాపాడిన వైద్యులు

## క్రిటికల్ కేర్ వైద్యుడు డా. ఎం. కార్తిక్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

సోమాజిగూడలోని యశోద హాస్పిటల్ లో వైద్యుల బృందం మౌలిక 29 సంవత్సరాల మహిళ, మంచిర్యాల నివాసి ప్రాణాలను అత్యాధునిక జీవనాధార చికిత్స అయిన వి ఎ ఎక్మో ద్వారా విజయవంతంగా రక్షించారు.రోగిని రాత్రి సమయంలో అత్యంత విషమ పరిస్థితిలో ఆసుపత్రికి తీసుకువచ్చారనీ, ఆమెకు సెప్టిక్ షాక్ కారణంగా గుండె పనితీరు తీవ్రంగా దెబ్బతినీ ,రక్తపోటు ప్రమాదకరంగా తగ్గిపోయిందనీ, రక్తపోటును నిలబెట్టేందుకు అధిక మోతాదులో మందులు అవసరమయ్యాయనీ, పరిస్థితి తీవ్రతను గుర్తించిన క్రిటికల్ కేర్ బృందం, కార్డియోథొరాసిక్ , పల్మనాలజీ విభాగాల వైద్యులతో కలిసి డా. ఎం.వి.రావు మార్గదర్శకత్వంలో వెంటనే ఎక్మో చికిత్సను ప్రారంభించారు.ఎక్మో అనేది గుండె , ఊపిరితిత్తుల పనిని తాత్కాలికంగా భర్తీ చేసే ప్రత్యేక జీవనాధార యంత్రం అనీ,ఇది శరీరం నుండి రక్తాన్ని తీసి, ఆక్సిజన్ ను జోడించి,కార్బన్ డయాక్సైడ్ను తొలగించి, మళ్ళీ శరీరంలోకి పంపుతుందనీ, దీనివల్ల గుండె , ఊపిరితిత్తులు విశ్రాంతి తీసుకుని కోలుకునే అవకాశం లభిస్తుందనీ,అదే సమయంలో యాంటీబయోటిక్స్ వంటి చికిత్సలు అసలు ఇన్ఫెక్షన్ను తగ్గిస్తాయనీ తెలిపారు.ఈ కేసులో ఎక్మో యంత్రం రోగి ప్రాణాలను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించి, ఆరు రోజుల తరువాత రోగి గుండె పనితీరు మెరుగుపడడంతో ఎక్మో ని తొలగించి ,అనంతరం రోగిని డిశ్చార్జ్ చేశారు.క్రిటికల్ కేర్ వైద్యుడు డా. ఎం. కార్తిక్ మాట్లాడుతూ ఎక్మో వంటి అత్యాధునిక చికిత్సలు కొన్ని ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. తీవ్రమైన పరిస్థితుల్లో ఉన్న రోగులను ఎక్మో సౌకర్యం ఉన్న ఆసుపత్రులకు సమయానికి తరలించడం ఎంత ముఖ్యమో ప్రజలు తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు.




# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి..

## ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

ఆల్ ఇండియాఎరుకల హక్కుల పోరాట సమితి కరీంనగర్ జిల్లా జనరల్ బాడీ సమావేశం ..కిసాన్ నగర్ లో ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితిముఖ్య అతిథిగా మాన్యులు జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ ఎరుకల పాల్గొని .. ఎరుకల ప్రజలు విద్యా ఉద్యోగ రంగాలలో వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం నుండి వచ్చే నిధులు సక్రమంగా అమలు కావటం లేదని రాష్ట్ర ఎరుకల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఏకలవ్య కార్పొరేషన్ చైర్మన్ పదవిని వెంటనే డిక్లేర్ చేయాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం మనకు కేటాయించినా బడ్జెట్ ను మనకు ఖర్చు చేయడం లేదు కాబట్టి మనకు కేటాయించినా బడ్జెట్ ను మనకే ఖర్చు పెట్టె విధంగా పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు అలాగే ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దేవురాయ సాయిలు మాట్లాడుతూ.. ఎరుకుల ప్రజలకు దక్కాల్సిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఎరుకల ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదని ఎరకాల ప్రజల వృత్తులను కోల్పోతున్నారని పేర్కొన్నారు.ఎరుకల ప్రజలకు ఇందిరామ్మా ఇండ్లు ఇప్పించాలని కోరారు ఎరుకల ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే నిధులు ఏది కూడా అందడం లేదని అదేవిధంగా ప్రభుత్వం ఎరుకల ప్రజలకు వారి యొక్క కులవృత్తులు కోల్పోతున్న దృష్ట్యా తట్టలు బుట్టలు అల్లుకునే ఎరుకల ప్రజలు వాళ్ళ కులవృత్తులను ప్లాస్టిక్ తట్టలు రావడం వల్ల కోల్పోయారు.ఓలుగుల భాగ్య, ప్రధాన కార్యదర్శి అంగిడి రజిత, ఎరుకల ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒలుగుత్తుల పోచయ్య ,ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి సదయ్య ,బిజిలి శ్రీనివాస్, బిజిలి శ్యామ్, బిజిలి దేవేందర్ రాష్ట్ర నాయకులు , వెలుగు నరసింహ ఉండాటి మల్లయ్య ఎస్ఐ మానుపాటి సంపత్ కుమార ,కట్ట రాజు ,బిజిలి సమ్మయ్య మున్సిపల్ కమిషనర్ రామలింగమ్మ ,రజిత ,మంజుల ,రాధా వినోద, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్క తల గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి జరిపారు

## ఆయన పుస్తకం భారతదేశ అభివృద్ధికి వికాసం. గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని ఆర్కతల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రోడ్డు రవాణా సేఫ్టీ గురించి ప్రతిజ్ఞ చేసి గ్రామంలో యువత అత్యవసరంగా కాకుండా అనవసరంగా రోడ్లపై వాహనాలతో తిరగకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా బయటకు వెళ్తున్న యువకులు కానీ పెద్దలు కానీ హెల్మెట్లు ధరించాలని రోడ్లపై జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఎక్కడినుండి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి యువత ఆదర్శంగా తీసుకొని మార్గదర్శకంగా నడవాలని అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే ఒకే మాల మాదిగ కులానికి చెందిన వ్యక్తి కాదని అన్ని కులాలకు ఆదర్శ దైవమని మునుముందు యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాల మేరకు సమిష్టిగా కృషిచేసి ఆయన రచించిన జీవోలను శిరసా వహించి ఉన్నత స్థాయిలో జీవించుటకు గట్టి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయులు ఎందరో అణగారిన వర్గాల గురించి పోరాడి హక్కులను తీసుకురావడం జరిగిందని. తెలిపారు ఈ కార్యక్రమంలో. గ్రామ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి. గ్రామ ఉపసర్పంచ్ . గ్రామ పంచాయితీ కార్యదర్శి ఉమా,శివలీల భాగయ్య,వార్డు మెంబర్లు. శ్రీశైలం, వెంకటయ్య, కావలి అంజయ్య, మానేయ్య, గంజాయి లక్ష్మి, ఫుల్ మద్ది కిష్టయ్య, నాయకులు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, గంజాయి జనార్ధన్, గంజాయి నర్సింలు, గంజాయి ఎల్లయ్య, గంజాయి రాజు, గంజాయి డింపు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# చిటిగిద్ద లో అంబేద్కర్ జయంతిని జరుపుకున్న యువ చైతన్య యువజన సంఘం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

మండల పరిధిలోని చిట్టికిద్ద గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని యువచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సభను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ శ్రీధర్ రావు మాట్లాడుతూ. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి యువకుడు పాటుపడాలని ఆయన ఆశయాలను నిలబెట్టుకునే విధంగా ఉద్యోగాలు సాధించుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే ఈరోజు మనం ఇలా ఉండే వాళ్ళం కాదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సుధాకర్ యువజన సంఘం అధ్యక్షులు అదేవిధంగా సంఘాల కమిటీ నాయకులు గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# అణగారిన వర్గాల అభ్యున్నతికి మరియు సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న జంగిలి శివకుమార్‌కు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**



సామాజిక సేవకుడు జంగిలి శివకుమార్‌ను 'అంబేద్కర్ సేవా పురస్కారం' వరించింది. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషికి గుర్తింపుగా నిర్వాహకులు ఈ అవార్డును ప్రదానం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల బాటలో శివకుమార్ అందిస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ప్రముఖులు కొనియాడారు.

# మహాన్ కన్స్ట్రక్షన్ ( అపార్ట్మెంట్స్ ) ను సందర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్ నగర్ పట్టణం లోని పలబట్ల చెన్నారములు సన్స్ నిర్మిస్తున్న మహాన్ కన్స్ట్రక్షన్ ( అపార్ట్మెంట్స్ ) ను ఈరోజు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు సందర్శించి నిర్మాణం జరుగుతున్న తీరును పరిశీలించారు. అలాగే నిర్మాణ పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వీరితో పాటు ఇందులో మహాన్ కన్స్ట్రక్షన్ యజమాని పలబట్ల జగన్మోహన్ రావు, పలబట్ల మణికంఠ, మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి,గజ్జల వినోద్ కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మియాపూర్ బస్ డిపో వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

నేడు బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మియాపూర్ ఆర్టీసీ డిపో దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పూలమాలతో సత్కరించడం జరిగినది. అనంతరం డి ఎస్ ఆర్ కే ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మానీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ , మియాపూర్ పలువురు ఆర్టిసి ఉద్యోగులు, ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, యశ్వంత్ లో పాల్గొన్నారు.




# ఆర్క తల గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి జరిపారు

## ఆయన పుస్తకం భారతదేశ అభివృద్ధికి వికాసం. గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని ఆర్కతల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రోడ్డు రవాణా సేఫ్టీ గురించి ప్రతిజ్ఞ చేసి గ్రామంలో యువత అత్యవసరంగా కాకుండా అనవసరంగా రోడ్లపై వాహనాలతో తిరగకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా బయటకు వెళ్తున్న యువకులు కానీ పెద్దలు కానీ హెల్మెట్లు ధరించాలని రోడ్లపై జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఎక్కడినుండి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి యువత ఆదర్శంగా తీసుకొని మార్గదర్శకంగా నడవాలని అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే ఒకే మాల మాదిగ కులానికి చెందిన వ్యక్తి కాదని అన్ని కులాలకు ఆదర్శ దైవమని మునుముందు యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాల మేరకు సమిష్టిగా కృషిచేసి ఆయన రచించిన జీవోలను శిరసా వహించి ఉన్నత స్థాయిలో జీవించుటకు గట్టి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయులు ఎందరో అణగారిన వర్గాల గురించి పోరాడి హక్కులను తీసుకురావడం జరిగిందని. తెలిపారు ఈ కార్యక్రమంలో. గ్రామ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి. గ్రామ ఉపసర్పంచ్ . గ్రామ పంచాయితీ కార్యదర్శి ఉమా,శివలీల భాగయ్య,వార్డు మెంబర్లు. శ్రీశైలం, వెంకటయ్య, కావలి అంజయ్య, మానేయ్య, గంజాయి లక్ష్మి, ఫుల్ మద్ది కిష్టయ్య, నాయకులు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, గంజాయి జనార్ధన్, గంజాయి నర్సింలు, గంజాయి ఎల్లయ్య, గంజాయి రాజు, గంజాయి డింపు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# అణగారిన వర్గాల అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికిస్ఫూర్తిదాయకం

## - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, ఏప్రిల్ 14 నీలగిరి వార్త :**

అణగారిన వర్గాల అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికిస్ఫూర్తిదాయకం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్బంగా తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో, అంబేద్కర్ పార్క్ లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దేశ రాజ్యాంగాన్ని రచించి అందరి నోటా అందరివాడుగా గుర్తింపు పొందిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ ఆ రోజు ఆ విధంగా ఆలోచించాడు కాబట్టే ఈ రోజు భారతదేశం అనేది ప్రపంచదేశాల్లో అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒక్కటిగా గుర్తింపు లభించిందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అసమానతలు లేని సమాజం కోసం చేసిన పోరాటం మరువలేనిదన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు, వ్యసనాలుకు బానిసలు కాకుండా.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో ముందుకు సాగాలని సూచించారు. బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమం అనంతరం పార్క్ లో అందరితో కలిసి సహ పంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ నిరజా, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.





# యావపూర్ గ్రామం లో 135.వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన

## గ్రామ సర్పంచ్ శివ లీల లక్ష్మణ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

మండల పరిధిలోని యావాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయం తి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు గ్రామ సర్పంచ్ శివ లీల లక్ష్మణ్ మాట్లాడుతూ. అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకం బాబా సాయం పోరాటం విద్యతోసమాజంలో సమానత్వం తీసుకువచ్చారని అన్నారు. ప్రపంచానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ మతానికి చెందినవారు కారు అన్ని మతాలకు ఆయన దేవుడేనని ఆయన ఇచ్చిన ఆశయాలతో ప్రజలు ముందుకు వెళ్లాలని యావపూర్ గ్రామ సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో. యమ్ అశోక్, బి పాండు,బి.ముని కుమార్, ఎం కుమార్, కె. రాజు, కె అనిల్, యమ్. సంజీవ్, వి. సత్యనారాయణ, బి. యాదయ్య, బి. మహేందర్, కె. పురుషోత్తం, బి. త్యాగరాజ్, ఎం రజిని కాంత్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## లింగంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా

# ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇంటర్ విద్యార్థులను సన్మానించారు

విద్యతోనే సమాజంలో సమానత్వం సాధ్యం

గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేష్

నవాబు పేట్ మండలం

నవాబుపేట్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఇవాళ భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతుందంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే సాధ్యమవుతుంది అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి లింగంపల్లి గ్రామంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు గ్రామంలో మొన్న జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో పాసైన విద్యార్థులకు సన్మానించడం జరిగిందని తెలిపారు అదేవిధంగా గ్రామంలో. మెగా హాస్పిటల్ ఆధ్వర్యంలో శంకర్పల్లి వారి సౌజన్యంతో లింగంపల్లి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. డాక్టర్ ప్రణీత్ గుప్తా జనరల్ ఫిజిషియల్ డాక్టర్ ఉదయ్ కిరణ్ దీవి చైతన్య రెడ్డి మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సమక్షంలో ఆర్థోపెటిక్ డైనకాలజీ పలు ఆరోగ్య సమస్యలపై వైద్యం నిర్వహించడం జరిగిందని డాక్టర్ తెలిపారు గ్రామంలో 250 నుండి 270.వరకు ఓపీలు రావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో గ్రామ యువత నందు పనిచేస్తుందని ఆయన ఆశయాలను. శిరసా వహిస్తామని గ్రామ సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో. వార్డు మెంబర్లు, గౌతమి శంకర్ గౌడ్, మల్లమ్మ మామయ్య, తలారి పాండురంగం, గోవింద్ రెడ్డి, కంతి పాండు, కండ్లపల్లి పాండు, కంతి పావని భీమయ్య, గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ముబారక్ పూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకున్న గ్రామ సర్పంచ్ జామ జయయ్య

ఉప సర్పంచ్ వడ్ల పార్వతమ్మ రాములు

నీలగిరి వార్తలు వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం

మండల పరిధిలోని ముబారక్ పూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన గ్రంథాలను ఆయన మానవత వాదాన్ని పెంపొందించే విధంగా ఉంటుందని ఆయన ఆశించిన జీవితాలను ప్రజలు పెంపొందించాలని తెలిపారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే ఒక అణగారిన వర్గాలకు చెందినవారు కాదు అన్ని మతాలకు అన్ని హక్కులు తీసుకువచ్చిన గొప్ప నాయకుడని తెలిపారు కార్యక్రమంలో. గ్రామ సీనియర్ నాయకులు అంతమొల దయాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి. వేణు కుమార్. గ్రామ వార్డు మెంబర్లు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణకై లౌకిక, ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాలి

అంబేద్కర్ స్ఫూర్తితో కుల నిర్మూలన ఉద్యమాలు

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాజ్యాంగ పరిరక్షణకై లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ కృషి చేశాడని తెలిపారు.చిన్న వయసులోనే కుల వివక్షతను ఎదుర్కొన్న అంబేద్కర్ కుల వ్యవస్థ నిర్మూలన తోనే వివక్ష అంతమై ఆత్మ గౌరవంతో జీవిస్తారని అన్నారు. భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పించాలని చెబితే అదే రాజ్యాంగం ద్వారా ఎన్నికై రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పరిపాలిస్తున్న పాలకులు ప్రజల హక్కులు అవకాశాలను హరించి వేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం రాజ్యాంగ విలువలపై తీవ్రమైన దాడి జరుగుతుందని ఆయన ఆరోపించారు. భారత రాజ్యాంగ స్ఫూర్తి అయిన ఫెడరల్ విధానం లౌకిక ప్రజాస్వామ్యం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్వతంత్ర న్యాయ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి తీసుకొచ్చి అధ్యక్ష తరహా పరిపాలన కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి రిజర్వేషన్లు అమలు చేస్తున్న సంస్థలు లేకుండా చేసి సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావడం తక్షణ అవసరమని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ముధం అరుణ్ కుమార్ నాయకులు దొడ్ల మోహన్, కర్రోళ్ల సత్యం, కుమ్మరి శ్రీహరి, దశరథ్,ఇంద్ర కుమార్,కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

భారత రాజ్యాంగ సృష్టికర్త డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.ఈ జయంతి వేడుకలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్, అడిషనల్ కలెక్టర్ విక్టర్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,ఆర్డీఓ గిరి,మున్సిపల్ కౌన్సిలర్స్, బహుజన సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ ఫోటో కి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ "జీవితం సుదీర్ఘంగా లేకపోయినా గొప్పగా ఉండాలని" అంబేద్కర్ గారి మాటలని గుర్తు చేసుకుంటూ సమానత్వం గల సమాజం నిర్మించుకున్నప్పుడే మనం వారికి ఇచ్చే గొప్ప నివాళి అని చెప్పారు.



## వేములవాడలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి ఉదయం నుంచే పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సందడి నెలకొంది. వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, న్యాయవాదులు,సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై మహనీయుడికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వేములవాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సీనియర్ న్యాయవాది గొంటి శంకర్ తెలంగాణ వాణి వేములవాడ నియోజకవర్గ ప్రతినిధి గొంటి గణేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా గొంటి శంకర్ మాట్లాడుతూ,భారతదేశానికి ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను ప్రజల జీవితాల్లో నాటిన గొప్ప దార్శనికుడు అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు.అలాగే గొంటి గణేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఒక గొప్ప మేధావి మాత్రమే కాకుండా సమాజ మార్పు కోసం జీవితాంతం పోరాడిన యోధుడని అన్నారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కుల వల్లే నేడు ప్రతి వర్గానికి సమాన అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరైన ప్రజలకు అరటిపండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.





## సిరిసిల్ల విద్యుత్ శాఖ ఎస్ఈగా టి.వేణుమాధవ్ బాధ్యతల స్వీకరణ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా టి. వేణుమాధవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఈ పదవిలో కొనసాగుతున్న బి. బిక్షపతి ములుగు జిల్లా ఎస్ఈగా బదిలీ కావడంతో, వారి స్థానంలో వేణుమాధవ్ ను నియమించారు.వేణుమాధవ్ ప్రస్తుతం కార్పొరేట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్గా విధులు నిర్వహిస్తూ ఉండగా, సిరిసిల్లకు బదిలీపై వచ్చారు. గతంలో జనగామ జిల్లాల్లో సూపరింటెండింగ్ ఇంజనీర్గా సేవలందించారు జిల్లాలో నాణ్యమైన విద్యుత్ సరఫరా, వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వేణుమాధవ్ తెలిపారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తానన్నారు.

## జాతర గ్రౌండ్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్యకరమైన ఆహార ప్రతిజ్ఞ నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా నా బిడ్డల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఈ క్రింది విధంగా ప్రతిజ్ఞ చేస్తున్నాను నా ప్రతిజ్ఞ. 1.నా పిల్లలకు వీలైనంత వరకు అది ఇంట్లో వండిన పోషక విలువలున్న ఆహారాన్ని అందిస్తాను 2. జంక్ ఫుడ్ మరియు ప్యాస్ఠానికంగా ఆహారాల వినియోగాన్ని తగ్గిస్తాను 3. స్థానికంగా లభించే చిరుధాన్యాలు కూరగాయలు మరియు పండ్లను మా కుటుంబ ఆహారంలో భాగంగా ఇస్తాను 4. నా పిల్లలకు సమతూల్య ఆహారం అందించి వారి శారీరాక మరియు మానసిక ఎదుగుదలకు తోడ్పడతాను. నా బిడ్డ ఆరోగ్యం- నా బాధ్యత జాతర గ్రౌండ్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ మరియు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది ర్యాలీ అండ్ ప్రతిజ్ఞ ఇందులో అంగన్వాడి టీచర్ సరస్వతి ఆయా స్వప్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దమ్ము రవి కి చిరు సన్మానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో సుద్దాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ. జయంతి సందర్భంగా సుద్దాలలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దమ్ము రవి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అదేవిధంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించిన సుద్దాల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దమ్ము రవి కి చిరు సన్మానం చేశారు ఇచట అంబేద్కర్ యువజన సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# భారతరత్న,రాజ్యాంగ నిర్మాత సామాజిక సంస్కర్త,విద్యావేత్త ఆర్థిక న్యాయకోవిధుడు ప్రగాఢ దేశభక్తుడు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

డా..బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘం నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

పొలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం డా!! బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘం నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు! రాజ్యాంగ నిర్మాత దార్శనికుడు బాబా సాహెబ్ అంబేద్కర్ ఏప్రిల్ 14 న 1891లో జన్మించారని ప్రపంచంలోనే ఉన్నతమైన చదువులు చదివి అనేక పట్టాలు పొందారని,భారత రాజ్యాంగ నిర్మాతగా,స్వతంత్ర భారత మొదటి న్యాయ మంత్రిగా పనిచేశారని,1990 లో భారతరత్న పొందారని,భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మెన్ గా వ్యవహరించి రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పాత్ర కీలకమని పొలాస నరేందర్ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ మాట్లాడుతూ అన్నారు.బుద్ధుడు ,కబీరు,మహాత్మా జ్యోతిబా పూలేలను తన గురువుగా ఆయన చెప్పారని, పూలే చూపిన దారుల్లో నడచిన అంబేద్కర్ భారతరత్నగా నిలిచారని బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాల అభివృద్ధికి, సంక్షేమముకై ,అంటరాని తనం నిర్మూలనకు జీవితకాలం రాజీలేని పోరాటం చేసి బడుగుల జ్ఞానజ్యోతిగా నిలిచారని నరేందర్ అన్నారు.మహిళల ఆస్తి హక్కు ,సమాన హక్కుల కోసం హిందూకోడ్ బిల్లు కోసం, ఓబీసీ సామాజిక వర్గాల హక్కుల కోసం" బీసీ కమీషన్"వేసి అధ్యయనం చేసి వారికి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని పోరాడారని తరతరాలుగా అణిచివేతకు గురైన ఎస్సీ,ఎస్టీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించిన ధీరోదాత్తుడు అంబేద్కర్ ని బీసీ నేత నరేందర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పుణ్యమే,రాజ్యాంగంలో ఆయన పొందుపరచిన ఆర్టికల్ 3 ద్వార కేంద్రం బలహీనుల పక్షం వహించాలనడం వలననే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని,అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీల సంక్షేమం కొరకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయాలని, ఏ ప్రభుత్వాలైన అంబేద్కర్ ఆదర్శాలను ఆలోచనలను,ఆశయాలను గౌరవించి బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాలకు జనాభా దామాషాన ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా తదితర అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ నేత పొలాస నరేందర్ ప్రభుత్వాలను కోరారు.జయంతి కార్యక్రమంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం ప్రదాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్ జిల్లా అధికార ప్రతినిధి పిన్నింటి హన్మాండ్లు,జిల్లా ఉపాధ్యక్షులు బిల్ల కృష్ణ,జిల్లా నేతలు ముద్రకోల లింబాద్రీ ముద్రకోల గణేష్ కత్రోజు జ్ఞానేశ్వర్, కత్రోజు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కమాన్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాముఖ్యతపై అంబేద్కర్ చూపిన దారిని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు .రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. యువత చదువు ద్వారా ఎదిగి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జూలూరి సుధాకర్,నిమ్మ విజయ్ కుమార్,ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్,మాజీ మున్సిపాల్ చెర్మన్ ఇందు ప్రియ,మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్,పిడుగు మమతా,రవీందర్ గౌడ్,జమీల్,సుగుణ, మామిళ్ళ రమేష్, ఆబిద్, రాశేఖర్,బల్ల శ్రీనివాస్, శశి, రాహుల్, అరుణ్,హైమద్, నిరంజన్, కర్ణకర్ ఉన్నారు.




# అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోనే అత్యధికంగా 189 యూనిట్ల రక్త సేకరణ

**రక్తదాతలను అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త**

**ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం, ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించిన కలెక్టర్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో భారత రాజ్యాంగ రూపశిల్పి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఎస్సీ,ఎస్టీ జిల్లా ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ మహనీయుల జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం, ప్రభుత్వ వైద్యశాలలోని చికిత్స పొందుతున్న వారి కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా రక్తదానం చేసిన వారికి హెల్మెట్లను అందజేసిన కామారెడ్డి రక్తదాతల సమూహము, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించడం జరిగింది.తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులు వేసవికాలంలో రక్తం దొరకక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారికోసం మరిన్ని రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజర్ బోర్డ్ చైర్మన్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్త మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు అని,భారత రాజ్యాంగాన్ని రూపొందించి బడుగు బలహీన వర్గాల కోసం ఎంతగానో పాటుపడిన వ్యక్తి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం కొత్త ఆలోచనకు నాంది పడుతుందని,189 యూనిట్ల రక్తాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా సేకరించడం రాష్ట్రంలోనే మొదటిసారి అని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి రక్తదాన శిబిరాలను ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ఆధ్వర్యంలో ఆరు వేల యూనిట్ల రక్తాన్ని మూడు సంవత్సరాల కాలంలో సేకరించడం జరిగిందని చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంస పత్రాలను,హెల్మెట్ లను అందజేయడం జరిగింది.రక్తదానం చేసిన ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలను కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకటి, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్,ఐవిఎఫ్ రాష్ట్ర నాయకులు కట్ట రవి కుమార్,నరేష్,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్,కామారెడ్డి రక్తదాతల సమూహా అధ్యక్షుడు జమీల్ హైమద్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి వెంకటేష్, సలహాదారులు శనిశెట్టి శ్రీనివాస్,యువజన విభాగం అధ్యక్షుడు ఎర్రం ఈశ్వర్,రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్,పర్ష వెంకటరమణ,జాలిగామ శ్రీకాంత్,కొత్త బీమ్ రాజ్,రాజన్న రాజయ్య,వంశీకృష్ణ,కాంబ్లీ కిషన్ వంశీకృష్ణ,ఎంఈఓ లు ఎల్లయ్య, జోసఫ్, రాజు, అంబేద్కర్ సంఘాలు యువజన సంఘాలు పాల్గొనడం జరిగింది.






# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అంబేద్కర్ అందరివాడుప్రపంచ మేధావి. భారత రాజ్యాంగ నిర్మాత జాతిపిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదినమును పురస్కరించుకొని మంగళవారము జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కృష్ణచారి, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్ లు మాట్లాడుతూ అంబేద్కర్ మన దేశానికి దిక్సూచి అనే అన్నారు . మన దేశంలోనే కాకుండా ప్రపంచమంతా కూడా గుర్తించిన మేధావి కేవలము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మన జాతిపిత అంబేద్కర్ ఏ కులానికో, ఈ వర్గానికో, ఏ మతానికో చెందిన వ్యక్తి కాదని ఈయన అందరివాడు అని తెలిపారు. కొన్ని శక్తులు ఈయన పేరును చెరిపివేయాలని చూస్తున్నారు కానీ ఈయన పేరును ఎవరు కూడా చెరిపి వేయలేరని ఈయన చరిత్రలో నిలిచిపోయే వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు కృష్ణమూర్తి ,జిల్లా మాజీ అధ్యక్షుడు బోక్కల వేణు, రాజు రావు, రాజేష్, కాషా గౌడ్, చాట్ల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు ఘనంగా పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు మరియు సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ ..ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కుల నిర్మూలనకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి.అని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గోనే శ్రీనివాస్ (బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు),కారంగుల అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు అన్వర్, హైమత్, అంజద్, సిద్ధిక్ లడ్డు.గోసంగి సత్యం, కాళ్ల గణేష్, వహీద్, సోమన్న గారి రాజు, లక్కపతిని గంగాధర్





## నవపేట్ మండలంలో మహనీయులకు నివాళులర్పించిన
# మండల వివిధ పార్టీల నాయకులు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండలంలో గత 20 రోజులుగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భీమ్ దీక్షను చేయడం జరిగింది. ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నినాదాలు ఇవ్వడం జరిగింది మండలంలో గత రెండు రోజులుగా మహనీయుల ఉత్సవాలను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించి జరపడం చాలా సంతోషకరం వివిధ పార్టీల నాయకుల. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చంద్రకాంత్, అంబేద్కర్ అధ్యక్షులు ఆనందం యావపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, గొల్లగూడ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గుబ్బడి పత్తేపూర్ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, బేకర్ శ్యామ్, గణపురం శ్రీనివాస్, పులిమామిడి బిజెపి నాయకులు రమేష్, వివిధ పార్టీల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన
# అత్తాపూర్ గ్రామంలో 135వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు

గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డిఉపసర్పంచ్ పులేందర్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం

నవాబుపేట్ మండల పరిధిలోని అత్తాపూర్ గ్రామంలో. మహనీయుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎంత ఘనంగా నిర్వహించారు ఏప్రిల్ 14 ఆయన జయంతి ఉత్సవాలను జరుపుకోవడంలో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన ఆశయ సాధనకు ప్రపంచ దేశాలు అభివృద్ధి చెందాయని ప్రతి యువత ఆయన ఆశించే విధంగా విద్యతో విజ్ఞానంతో మెలగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## ప్రజలు వేసవికాలం ఎండ వేడిని తట్టుకోవడానికి
# చలివేంద్రన్ని ఉపయోగించుకోవాలి

మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం. అనన్య

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి




వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు స్వర్గీయ గడ్డం. శైలజమ్మ జ్ఞాపకార్థం చలి వేంద్రాన్ని ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ . గడ్డం. అనన్య. ఈ సందర్భంగా ప్రజల అవసరాల నిమిత్తం ఎండాకాలం ప్రజలకు చల్లని నీరు అందించడం మంచి సేవ కార్యక్రమం అని వికారాబాద్ ఏఎం సి చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ పాలక వర్గాన్ని అభినందించారు వికారాబాద్ రైతు బజార్ లో, కూరగాయల మార్కెట్ (బీట్ల ) వద్ద 3 చోట్ల ఈ చలి వేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ మల్లేశం, సెక్రటరీ ఫాసియొద్దీన్, డైరెక్టర్ లు రాజునాయక్, పాపిరెడ్డి, నాయకులు విజయ్, నరేందర్, ఇమ్రాన్ మార్కెట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏక్ మామిడి గ్రామంలో అంగరంగ వైభవంగా
# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి జరుపుకున్న నవోదయ యువజన సంఘం

సంఘ అధ్యక్షులు.
ముక్కు రవికుమార్

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మాజీ ఎంపిటిసి పురుషోత్తం చారి.
బార్వాది నరేందర్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల పరిధిలోని ఎకమామిడి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను ఎంతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. నవోదయ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ. అంతరాలు లేవు భారతీయ సమాజం కోసం సరితప్పించి భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ పద్మశాలి ఆశయాలను ఆశయాలను పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు ఆయన పుస్తకం భారతదేశ అభివృద్ధికి వికాసం ఆయన ఒక కులానికో వర్గానికి చెందిన సంపద కాదు ఈ దేశపు సంపదని భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ముక్కు నర్సింగ్ రావు, గొర్రె చంద్రశేఖర్, ముక్కు ప్రభాకర్, గడ్డం రాజు, డి. మహేందర్, గడ్డం రాజేందర్, ముక్కు కుమార్, బట్ట రవి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మాదిరెడ్డిపల్లి గ్రామం లో అంబేద్కర్ 135వ జయంతిఘనంగా నిర్వహించరు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా

నవాబుపేట మండలం

నవాబు పేట్ మండల పరిధిలోని మాదిరెడ్డిపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత పాటుపడాలని ఆయన ఆశించిన విధంగా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామ సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రవీందర్ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గుట్టకింది రవికుమార్ మాదిగ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలారి రాజు బీజేవైఎం మండల అధ్యక్షులు దగ్గుల శ్రీహరి గౌడ్ 1వ వార్డు నెంబరు గుట్టకింది రామకృష్ణ మల్లేష్ నర్సిములు ఆంజనేయులు బుచ్చయ్య మణెమ్మలా ప్రభు మనయ్య రాజు చెంద్రయ్య కాంతం బాబు అంబేద్కర్ యువజన సంఘం 2అధ్యక్షులు యావపురం మాధవ్ తదితరులు పాల్గొన్నారు



# నారెగుడా గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు

ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది విద్యతో సాధించిన గొప్ప మేధావి

గ్రామ సర్పంచ్. దీపిక దశరథ్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండలంలోని నారెగుడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే లాంటి మహనీయులకు క్రమం తప్పకుండా గ్రామ ప్రజలు ప్రతిరోజు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందని అదేవిధంగా గ్రామంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువకులు తమ పూసకారాన్ని చూపించడంలో ముందు ఉంటాడు చాలా గొప్ప విషయము అని రామ సంఘ నాయకులు తెలిపారు. గ్రామ సర్పంచ్ దీపిక దశరథ్ మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది కేవలం జ్ఞానంతో రాజ్యాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరు సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాలు మెచ్చుకునేల పొందున్నారు మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తమ తక్కువ కాదని ఉండాలన్నారు ఏ వర్గమైన



అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ దేశంలో ప్రతి వారికి కావలసిన వ్యక్తి అంబేద్కర్ అని ఒక వర్గం కులానికి కాదని అందరి కోసమే రాజ్యాంగం రచించిన మహా మేధావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్, ఉప సర్పంచ్, శ్రీనివాస్, వార్డు మెంబర్లు, శేఖర్ రెడ్డి, రూపవతి, అమృతమ్మ, రవీందర్, మాజీ సర్పంచులు మాణిక్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పరమయ్య, గ్రామ పెద్దలు. రఘునందన్ రెడ్డి, చంద్రారెడ్డి, నాగిరెడ్డి, మైపాల్ రెడ్డి, భీమ్ దీక్ష కొనసాగించిన 20 మంది సభ్యులు, శివరాజ్, కుమార్, దేవ కుమార్, రాజు, ఈశ్వర్, కృష్ణ, బుచ్చయ్య, రాజు, భీమ్రావు, నవ జ్యోతి యువజన సంఘం అధ్యక్షులు నవీన ఉపాధ్యక్షులు ప్రసాద్ గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులు భూ కబ్జాదారులకు వత్తాసు.

అంజనాద్రి నగర్ ప్లాట్ ఓనర్ల ఆవేదన

అబ్దుల్లాపూర్ మెట్టు నీలగిరి వార్త (ఏప్రిల్ 14):

ప్రభుత్వ అధికారులు భూ కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారని అంజనాద్రి నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు ఈ ఆరోపణలు చేశారు. సభ్యుల వివరాల ప్రకారం, కుంట్లూర్ గ్రామ రెవెన్యూ సర్వే నంబర్లు 204, 208లో 1994లో అంజనాద్రి నగర్, పార్థసారథిపురం పేర్లతో లేఅవుట్లు రూపొందించి ప్లాట్లు విక్రయించారు. అప్పటి నుండి ప్లాట్ యజమానులు తమ భూములను స్వాధీనం చేసుకుని వినియోగంలో ఉంచుకుంటూ వచ్చారని తెలిపారు. అయితే ఇటీవల కొంతమంది దెవలపర్లు అక్రమంగా భూమిలోకి ప్రవేశించి, కాంపౌండ్ గోడలను కూల్చివేయడంతో పాటు లేఅవుట్ రోడ్లను ఆక్రమించి ప్లాట్ యజమానులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ భూమి విలువ సుమారు రూ. 200 కోట్లకు పైగా ఉంటుదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో చట్టబద్ధ హక్కులు లేకపోయినా, రెవెన్యూ అధికారులు పాసుబుక్స్ జారీ చేయడం, భూమిని నాన్-అగ్రికల్చర్‌గా మార్చడం, అలాగే హెచ్ఎండిఏ ద్వారా లేఅవుట్ అనుమతులు ఇవ్వడం అనుమానాస్పదమని ప్రశ్నించారు. కోర్టులో కేసు కొనసాగుతున్నప్పటికీ అనుమతులు ఎలా మంజూరు చేస్తున్నారని అధికారులను నిలదీశారు. 1979లో జరిగిన అమ్మకపు ఒప్పందాన్ని ఆధారంగా చూపిస్తూ ప్రత్యర్థులు హక్కులు కలిగి ఉన్నట్లు చెబుతున్నప్పటికీ, ఆ లావాదేవీ చట్టబద్ధం కాదని, సంబంధిత ఆర్డినెన్సులు మరియు ట్రిబ్యునల్ తీర్పులు తమకే అనుకూలంగా ఉన్నాయని వివరించారు. 2009లో జాయింట్ కలెక్టర్ ఇచ్చిన రద్దు ఉత్తర్వులను కూడా గుర్తు చేశారు. ఈ విషయంపై ఫిర్యాదు చేయగా హైడ్రా జోక్యం చేసుకుని, కమిషనర్ ఏ.వి. రంగనాథ్ అక్రమంగా ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించాలని ఆదేశించారని తెలిపారు. ఇప్పటికే సుమారు 120 మంది ప్లాట్ యజమానులు ఈ వివాదంతో నష్టపోతున్నారని, తమ పిల్లల భవిష్యత్ కోసం కొనుగోలు చేసిన ప్లాట్లపై ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంట్లూర్ గ్రామంలో లేని భూమిపై లేఅవుట్ చేసి అమాయక ప్లాట్ ఓనర్లను మోసం చేస్తున్నారని, ఒకవైపు రెవెన్యూ అధికారులు పాసుబుక్స్ ఇస్తే, మరోవైపు హెచ్ఎండిఏ అధికారులు లేఅవుట్ అనుమతులు ఇవ్వడం ద్వారా మరింత అన్యాయం జరుగుతోందని ప్లాట్ ఓనర్లు ఆరోపిస్తున్నారు. కోర్టులో కేసు కొనసాగుతున్నప్పటికీ అనుమతులు ఎలా మంజూరు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. కార్యక్రమం లో అంజనాద్రి నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెరుకూరి గోపీనాథ్, పార్థసారథి పురం ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బద్దం భూపాల్ రెడ్డి, ల్యాండ్ ఓనర్ గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన కళ్లెం నవజీవన్ రెడ్డి!

**హయత్ నగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 14):**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హయత్ నగర్ లోని జాతీయ రహదారి లో , అనుమగల్ హయత్ నగర్‌లో, తొర్రూర్ రోడ్ పెద్దమ్మ గుడి వద్ద అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి వెలుగుదారని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అసమానతలు లేని సమాజ కోసం చేసిన పోరాటం మరువలేదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో ముందుకు సాగాలని సూచించారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్, సీనియర్ నాయకులు సంఘీ అశోక్,జంజ్య నాయక్, సురేష్ రెడ్డి, బాలు నాయక్,శక్తి సింగ్,డివిజన్, మోర్చా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, బీజేవైఎం సీనియర్ నాయకులు ఎర్ర ప్రేమ్, బీజేవైఎం అధ్యక్షులు అఖిలేష్,బీజేవైఎం నాయకులు అభిలాష్, ప్రణవ్, మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు




# అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి కొవ్వూరు బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు పట్టణంలోని నాలుగో వార్డ్ నందు అంబేద్కర్ ప్రజాసేవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన 135వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ నాలుగో వార్డ్ ఇంచార్జ్ బొంత కిషోర్, అంబేద్కర్ ప్రజా సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంపులను, ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజలు కుల వివక్షత గురై ఎన్నో అవమానాలను ఎదుర్కొనే వారిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించి భారత రాజ్యాంగ రూపకల్పనల్లో ముఖ్యభూమితో పోషించి సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులను కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించారు అన్నారు. నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వేచ్ఛ హక్కులను పొందుతున్నారంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే సాధ్యపడిందన్నారు ప్రపంచ దేశాలు గర్వించే రాజ్యాంగాన్ని భారతదేశంలోకి అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారి ఆశయ సాధనను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి మద్దిపట్ల శివరామకృష్ణ, జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, సురపనేని చిన్ని సూర్యదేవర రంజిత్, దాయన రామకృష్ణ వేమగిరి వెంకట్రావు అర్జీలు రామకృష్ణ, పెనుమాకు జయరాజు , కె నవ్య నాలం శ్రీనివాస్ అంబేద్కర్ ప్రజాసేవ సంఘం గౌరవ అధ్యక్షులు బొంత శ్యామ రవి ప్రకాష్, అధ్యక్షులు పి శేఖర్, కార్యదర్శి గారపాటి రవి, కోశాధికారి బొంత కిషోర్, బంగారయ్య, నాయకులు కార్యకర్తలు అభిమానులు అంబేద్కర్ ప్రజాసేవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన మన లక్ష్యం ఎమ్మెల్యే ముప్పిడి





**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

కొవ్వూరు సమాజంలో రుగ్మతలను తొలగించి ప్రజలందరికీ స్వేచ్ఛ సమాన హక్కులను కల్పించిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు పట్టణంలోని 14 వ వార్డు టిడిపి ఇన్చార్జి వగల ప్రతాప్, చీర రాంప్రసాద్ క్షౌర విజయరాజు పుచ్చ అనిల్ కుమార్ మల్లవర కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135వ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని రచించారని నవ భారత్ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయా సాధన మన లక్ష్యం అని అన్నారు అనంతరం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన జట్టు లకు బహుమతులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి , జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్ టీవీ రామారావు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని సూర్యదేవర రంజిత్ కుమార్ మరపట్ల కళాధర్ చక్రవర్తి అర్జిల్లి రామకృష్ణ దాయన రామకృష్ణ పాలూరి నీలిమ, కడదారి నవ్య, టిరుపల్లి మోహన్ రావు జువ్వల సేవమ్మ పెరుబండి లాజర్ రామవరపు సన్యాసిరావు, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు దళిత జాతి అభ్యున్నతికి బాటలు వేసిన దైవం భారతరత్న డాక్టర్ .బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ అన్నారు. కొవ్వూరు మండలం ఐ పంగిడి దేచర్ల గ్రామాలలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు తెలుగు యువత నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన ఘన నివాళి అర్పించారు. అంబేద్కర్ ఆశ యా సాధనకు అందరూ కృషి చేయాలని అని బాలకృష్ణ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ కళా దినోత్సవం

**నీలగిరి వార్త**

ప్రపంచ కళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. సృజనాత్మకతపై ప్రపంచంవ్యాప్తంగా అవగాహన కలిపించడంకోసం ప్రపంచ కళల అసోసియేషన్ ఈ దినోత్సవాన్ని నిర్ణయించింది. గ్వాడలజరాలో జరిగిన ప్రపంచ కళల అసోసియేషన్ యొక్క 17వ సమావేశంలో ఏప్రిల్ 15న ప్రపంచ కళా దినోత్సవంగా ప్రకటిస్తూ ప్రతిపాదన పంపడంతోపాటూ 2012లో మొదటిసారిగా ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. టర్కీ దేశపు బెడ్రీ బయకమ్ ఈ ప్రతిపాదనకు సహాయం అందించగా, రోసా మరియా బురిల్లో వెలస్కో (మెక్సికో), అన్నే పుర్నీ (ఫ్రాన్స్), లియు డావీ (చైనా), క్రిస్టోస్ సైమోనైడ్స్ (సైప్రస్), అండర్స్ లిడెన్ (స్వీడన్), కాన్ ఐరీ (జపాన్), పావెల్ క్రాల్ (స్లొవేకియా), దేవ్ చౌరాముస్ (మారిషస్), హిల్డే రాంగ్స్కోగ్ (నార్వే) తదితరులు సంతకాలు చేశారు. దాంతో ఈ ప్రతిపాదన ఏకగ్రీవంగా అంగీకరించబడింది. ఇటలీకి చెందిన చిత్రకారుడు లియొనార్డో డావిన్సి గౌరవార్థం ఆయన పుట్టినరోజైన ఏప్రిల్ 15న ఈ దినోత్సవం నిర్ణయించబడింది. కళా, ప్రపంచ శాంతి, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, సహనం, సోదర, బహుళ సాంస్కృతికత, ఇతర రంగాలకు డావిన్సి ప్రతీకగా నిలిచాడు.






## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ అందరివాడు: సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 14:**

రాజ్యాంగ నిర్మాత భారతరత్న.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థులు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆయన సేవలనుస్పరించుకుంటూ అంబేద్కర్ చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గట్టుప్పల్ మండలం లోని తేరటు పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు మహనీయుని స్మరించుకుని వారి. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన అతికొద్ది మందిలో ఒకరని అంబేద్కర్ కొందరు వాడు కాదని అందరివాడు వారి సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. యువత అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొట్టు శివకుమార్, వార్డు సభ్యులు బండారి రాములు, బండ యాదయ్య, బొట్ట సుప్రీం, వల్లూరి శ్రీశైలం, వివిధ పార్టీల నాయకులు లక్ష్మయ్య, నరసింహ, లింగయ్య, సైదులు, కృష్ణయ్య నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం

### గత ఐదేళ్లు అరచాక పాలన సాగించిన ఘనులు

### ఇప్పుడేమో అభివృద్ధి మోకాలడ్డే యత్నాలు

### మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పార్థసారథి

**,ఏప్రిల్14నీలగిరి వార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని మంత్రి పార్థసారధి అన్నారు. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ సాగించిన ఈ ’ఉన్మాద రాజకీయాలు’ చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి పార్థసారధి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని అన్నారు. జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి.. గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు.